తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
జనంసాక్షి
www.janamsakshi.org
వరంగల్ - ఆదిలాబాద్
హన్మకొండ| జనగాం |ములుగు నిర్మల్ |మంచిర్యాల
ప్రొ॥ జయశంకర్ భూపాలపల్లి కొమురం భీం ఆసిఫాబాద్
మహబూబాబాద్
బుధవారం
02 ఏప్రిల్ 2025
పేజీలు : 08



# సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలి

- సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్



**ఆదిలాబాద్ ప్రతినిధి, (జనంసాక్షి) :** సన్నబియ్యం పథకంను జిల్లా ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ రాజర్షి షా అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్మాత్మకంగా ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పథకంను మంగళవారం ఆయన జిల్లా కేంద్రంలో రేషన్ షాపు లో లబ్దిదారులకు స్వయంగా హాజరై పథకంను ప్రారంభించి బియ్యాన్ని అందించారు. ఈ సందర్బంగా కలెక్టర్ మాట్లాడుతూ పేద ప్రజల కోసం రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఈరోజు ఘనంగా ప్రారంభించడం జరిగిందన్నారు. ప్రజలు రేషన్ డీలర్ల షాపుల వద్దకు వెళ్లి ఆధార్ కార్డు చూపించి బియ్యం తీసుకోవాలన్నారు. ఈ పథకంను పేద ప్రజలందరూ తప్పకుండా సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా అదనపు కలెక్టర్ శ్యామలా దేవితో పాటు ఇతర అధికారుల పాల్గొన్నారు.

# పేదల ఆహార భద్రతకు పెద్దపీట

- పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి



**పరకాల, ఏప్రిల్ 1 (జనం సాక్షి):** పేద ప్రజల ఆహార భద్రతకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి అన్నారు.మంగళవారం సంగెం, గీసుకొండ, దామెర, ఆత్మకూర్, పరకాల పట్టణంలోని మాదారం, నడికుడ మండల కేంద్రాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్ఏ మాట్లాడుతూ దారిద్ర్య రేఖకు దిగువన ఉన్న తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు నేటి నుండి సన్న బియ్యం పంపిణీ చేస్తున్నామని అన్నారు.ప్రజల జీవన ప్రమానాలు పెంపొందించేందుకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. పేద ప్రజల సంక్షేమం వారి ఆర్థిక అభివృద్ధి లక్ష్యంగా తమ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.చరిత్ర పుటలలో నిలిచేది పేద ప్రజలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం అని, దీనిని మార్చే ధైర్యం రాబోయే ఏ ప్రభుత్వానికి లేదన్నారు.తెల్ల రేషన్ కార్డు కలిగిన కుటుంబాలకు సంబంధించి ప్రతి ఒక్కరికీ 6 కిలోల చొప్పున సన్న బియ్యం పంపిణీ ఇస్తున్నామని తెలిపారు.ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్న సన్న బియ్యం పథకాన్ని ఎన్నికల ముందు ఇచ్చిన మాట మేరకు రాష్ట్రవ్యాప్తంగా పంపిణీ చేస్తున్నామన్నారు.10 సంవత్సరాల పాలన చేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం సన్న బియ్యం ఇవ్వకుండా ప్రజలను మోసం చేసిందన్నారు.పేదలకు సన్న బియ్యం పథకాన్ని ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి బట్టి విక్రమార్క, పౌరసరఫరాల శాఖ మంత్రి శ్రీ ఉత్తంకుమార్ రెడ్డి కి పరకాల నియోజకవర్గ ప్రజల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.



# కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్‌ను సందర్శించిన జెన్ కో చైర్మన్

**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** జయశంకర్ భూపాలపల్లి జిల్లా గణపురం మండలం చెల్పూరు కాకతీయ థర్మల్ పవర్ ప్రాజెక్ట్ ను మంగళవారం తెలంగాణ రాష్ట్ర ఇంధన శాఖ ప్రిన్సిపల్ సెక్రటరీ, జెన్ కో చైర్మన్, మేనేజింగ్ డైరెక్టర్ సందీప్ కుమార్ సుల్తానియా సందర్శించారు. హన్మకొండ సర్క్యూట్ గెస్ట్ హౌస్ నుండి ఉదయాన్నే బయల్దేరిన ప్రిన్సిపల్ సెక్రటరీ నేరుగా తాడిచెర్ల చేరుకున్నారు. అక్కడ థర్మల్ డైరెక్టర్, కెటిపిపి చీఫ్ ఇంజనీర్ బృందంతో విద్యుత్ ఉత్పత్తికి కావలసిన బొగ్గు గనుల వద్ద నాణ్యత పరిశీలించారు. తిరిగి మధ్యాహ్నం చెల్పూరు కెటిపిపికి చేరుకున్నారు. మొదటి, రెండవ దశ పవర్ ప్లాంట్ లోని కోల్ హ్యాండ్లింగ్ ప్లాంట్, బాయిలర్ టర్బైన్ జనరేటర్ స్విచ్ యార్డ్, జెన్ కో కాలనీ స్కూల్, ప్రాజెక్ట్ లో అన్ని విభాగాలను సాయంత్రం వరకు క్షుణ్ణంగా పరిశీలించారు. చిన్న చిన్న విభాగాల్లో లోపాలు ఏర్పడగా అందుబాటులో ఉన్న అధికారులను మందలించారు. పనులు సక్రమంగా చేయాలని పలు సూచనలు, జాగ్రత్తలు తెలియజేశారు. చీఫ్ ఇంజనీర్ చిట్టాప్రగడ ప్రకాష్ అన్ని విభాగాల సూపరింటెండెంట్ ఇంజనీర్లు, ట్రేడ్ యూనియన్ నాయకులు, అసోసియేషన్ నాయకులు, స్థానిక ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు, భూ నిర్వాసితులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అర్టిజన్ కార్మికుల కన్వర్షన్ గురించి జాయింట్ యాక్షన్ కమిటీ సభ్యులు వినతి పత్రం ఇవ్వగా స్వీకరించిన సందీప్ కుమార్ సుల్తానియా సానుకూలంగా స్పందించి సాధ్యమైనంత త్వరగా పరిష్కారం అయ్యేలా చేస్తానని హామి ఇచ్చారు.

## సెంట్రల్ యూనివర్సిటీ భూముల అమ్మకాన్ని
# రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలి

- సిపిఎం ఏరియా కమిటి కార్యదర్శి నమిండ్ల స్వామి



**చెన్నారావుపేట, ఏప్రిల్ 1 (జనం సాక్షి):** సెంట్రల్ యూనివర్సిటి భూముల అమ్మకాన్ని రాష్ట్ర ప్రభుత్వం విరమించుకోవాలని సిపిఎం ఏరియా కమిటి కార్యదర్శి నమిండ్ల స్వామి అన్నారు. మంగళవారం మండలంలోని పాపయ్య పేట ల్ గ్రామంలో సిపిఎం ఆధ్వర్యంలో రాష్ట్ర ప్రభుత్వ దిష్టిబొమ్మను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా సిపిఎం పార్టి ఏరియా కమిటి కార్యదర్శి నమిండ్ల స్వామి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం సెంట్రల్ యూనివర్సిటీకి సంబంధించిన 400 ఎకరాల భూమిని కార్పొరేట్ శక్తులకు అప్పజెప్పడం సరైన పద్ధతి కాదన్నారు. అంతేకాక భవిష్యత్తులో విద్యార్థుల జీవితాలను గాడిన పడేసే విధంగా ఉందని తప్పుడు ఆలోచన పద్ధతిలో రాష్ట్ర ప్రభుత్వం వ్యవహరించడం విడ్డూరంగా ఉందన్నారు. జెసిబిలతో భూములను మొత్తం చదును చేస్తూ అడ్డు వచ్చిన యూనివర్సిటీ విద్యార్థుల పై అక్రమ కేసులు పెట్టి దాడులు చేయడం న్యాయం కాదన్నారు. అలాగే మాజీ ఎస్ఎఫ్ఐ నాయకులు జన్ను రమేష్, కుక్కల సతీష్ లను పోలీసు అధికారులు తెల్లవారుజామున అక్రమంగా అరెస్టు చేయడం ప్రజా ఉద్యమాలు చేసే నాయకులపై కేసులు పెట్టడం ప్రశ్నించే గొంతుకలను అణిచివేయడం పద్ధతి కాదన్నారు. అరెస్టు అయిన నాయకులను తక్షణమే విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో నాయకులు అబ్బదాసి అశోక్, జనార్ధన్ రెడ్డి, బిల్లా భూపాల్ రెడ్డి, యాకయ్య, మొర్రి శ్రీను పాల్గొన్నారు.

# పేదల కోసమే సన్న బియ్యం పంపిణీ

- దేశంలో ప్రథమంగా రాష్ట్రంలోనే ప్రారంభం
- ఎమ్మెల్సీ దండే విటల్



**కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా బ్యూరో ఏప్రిల్ 1 (జనం సాక్షి) :** పేద ప్రజలను ఆదుకోవడానికి కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో దేశంలో తొలిసారిగా రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ పథకా న్ని ప్రవేశ పెట్టడం జరిగిందని ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఎమ్మెల్సీ దండేవిటల్ అన్నారు. మంగళవారం కొమరం భీమ్ ఆసిఫాబాద్ జిల్లా కాగజ్ నగర్ పట్టణంలోని ఇందిరా మార్కెట్, మండలంలోని బట్టుపల్లి గ్రామాల్లో రేషన్ షాపుల ద్వారా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్సీ ప్రారంభించారు. పేద ప్రజల కోసం, మహిళల కోసం, రైతుల సంక్షేమం కోసం ఇలా అన్ని వర్గాల ప్రజల కోసం కాంగ్రెస్ పార్టీ అనేక సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని దండ విటల్ వివరించారు. సన్న బియ్యం పంపి ణీ లో దళారుల ప్రమేయం లేకుండా చూడాలని ఆయన అధికారులకు సూచించారు. ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న కార్యక్రమాన్ని ఎలాంటి ఆటంకాలు లేకుండా నిర్వహించాల్సిన బాధ్యత అధికారులు, రేషన్ డీలర్ల పైన ఉందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఎడిషన్ కలెక్టర్ డేవిడ్, కాగజ్ నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధ శుక్ల, తాహసిల్దార కిరణ్ కుమార్ , పంచాయతీ కార్యదర్శి మహేష్, స్థానిక డీలర్లు పిరిసింగుల శంకరయ్య, శేషగిరి రావు, సుందర్ సింగ్ , కాంగ్రెస్ నాయకులు షబ్బీర్ హుస్సేన్, జక్కు సురేష్, రేషన్ కార్డు దారులు, తదితరులు పాల్గొన్నారు

# అర్హత గల ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ

**జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**

మంచిర్యాల ప్రతినిధి, ఏప్రిల్ 1 (జనంసాక్షి) : తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో భాగంగా తెల్ల రేషన్ కార్డు కలిగిన అర్హులైన ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం పంపిణీ చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. మంగళవారం జిల్లాలోని నస్పూర్ మండల కేంద్రంలోని రెండు చౌక ధరల దుకాణాలలో జిల్లా పౌరసరఫరాల శాఖ అధికారి బ్రహ్మారావు



తో కలిసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.... పేదవారి కడుపు నిండా అన్నం పెట్టాలని ఉద్దేశంతో ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని జిల్లాలో సమర్థవంతంగా అమలు చేయడం జరుగుతుందని తెలిపారు. రేషన్ కార్డు కలిగిన ప్రతి లబ్ధిదారుడికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ప్రభుత్వం శ్రీకారం చుట్టిందని, సంబంధిత అధికారుల సమన్వయంతో ప్రతి లబ్ధిదారుడికి సన్న బియ్యం అందేలా చర్యలు తీసుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో చౌక ధరల దుకాణాల నిర్వాహకులు, సంబంధిత అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి



సారంగాపూర్ మార్చి 31 (జనం సాక్షి) :మండలంలోని వంజర్ గ్రామంలో మంగళవారం రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి,మరొకరికి సల్ప గాయాలు అయినట్లు ఎస్సై శ్రీకాంత్ తెలిపారు.పోలీసులు స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..వంజర్ చెందిన చాకపురం లచ్చన్న(72),లక్ష్మన్, చందాల రమేష్ లు ఒకే ద్విచక్రవాహనం పై ముగ్గురు అదే గ్రామంలోని మరొకరి ఇంటికి వెళుతుండగా మార్గమధ్యలో కుక్కలు అడ్డం రావడంతో వాహనం నడుపుతున్న రమేష్ అకస్మాత్తుగా బ్రేక్ వేయడంతో ఈ రోడ్డు ప్రమాదం జరిగింది రమేష్ కు సల్ప గాయాలు కాగా లచ్చన్నకు తీవ్ర గాయాలు అయ్యాయి, లక్ష్మన్ కు ఎటువంటి గాయాలు కాలేదు.గాయపడ్డ లచ్చన్న ను నిర్మల్ ఆసుపత్రికి తరలించగా చికిత్స పొందుతూ మృతిచెందాడు.ఈ మేరకు సారంగాపూర్ ఎస్సై కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## హెచ్‌సియూ భూముల కేటాయింపు ప్రక్రియ ఉపసంహరించుకోవాలి

- **యూవైఎఫ్ ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్**
- **తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్**



మల్హర్, ఏప్రిల్ 01(జనంసాక్షి): కాంగ్రెస్ ప్రభుత్వం హెచ్ సి యూ భూముల కేటాయింపు ప్రక్రియను తక్షణమే ఉపసం హరించుకోవాలని యూవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు అక్కల బాపు యాదవ్, తెలంగాణ ప్రజా ఫ్రంట్ జిల్లా అధ్యక్షులు పీక కిరణ్ డిమాండ్ చేశారు. మంగళవారం మండలంలోని కొయ్యూరు విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడారు. హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ కి చెందిన 400 ఎకరాల భూమిని టిజిఐఐసి కి రాష్ట్ర ప్రభుత్వం కట్టబెట్టడం కంచె చేను మేసిన చందంగా ఉందని విమర్శించారు. దీనిని నిరసిస్తూ ఉద్యమిస్తున్న విద్యార్థులపై దాడి చేయడం అక్రమంగా నిర్బంధించడం దారుణం అన్నారు. విశ్వవిద్యాలయానికి కేటాయించిన స్థలాన్ని కేవలం విద్యారంగ అభివృద్ధికి, పురోగతికి పరిశోధనకు మాత్రమే వినియోగించాలని ఇతరములకు కేటాయించరాదు అని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో వారి వెంట రైతు సంఘం నాయకుడు బుర్రి కుమారస్వామి, ప్రజా సంఘాల నాయకులు పాల్గొన్నారు.

## రౌడీషీటర్‌లకు కౌన్సిలింగ్

- **సత్ప్రవర్తనతో మెలగాలని సూచన**
- **జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు**



జైపూర్ , ఏప్రిల్ 1 (జనంసాక్షి) : శ్రీరాంపూర్ పోలీస్ సర్కిల్ పరిధిలో గల రౌడీషీటర్లందరినీ పిలిపించి సత్ప్రవర్తనతో నడుచుకోవాలని , ఎటువంటి అసంఘిక కార్యక్రమాలలో పాల్గొనకూడదని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు సూచించారు. మంచిర్యాల జిల్లా జైపూర్ పోలీస్ స్టేషన్ నందు జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్లు ఆధ్వర్యంలో రౌడీషీటర్లకు కౌన్సెలింగ్ ఇచ్చారు. ఎటువంటి కేసుల్లోనైనా ఇన్వాల్వ్ కాకూడదని, ఒకవేళ అయితే చట్టరీత్యా చర్యలు తీసుకుంటామని వారందరికీ కౌన్సిలింగ్ ఇచ్చారు. ఇట్టి కార్యక్రమంలో శ్రీరాంపూర్ సిఐ వేణు చందర్ , జైపూర్, భీమారం ఎస్సైలు పాల్గొన్నారు.

## బుధరావుపేటలో సన్న బియ్యం పంపిణీ

- **ప్రారంభించిన ఎద్ల జగన్మోహన్ రెడ్డి..**



ఖానాపురం,ఏప్రిల్ 1(జనం సాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ప్రతిష్ఠాత్మకంగా నిర్వహించ తలపెట్టిన సన్నబియ్యం పంపిణీ, నెక్కొండ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఎద్ల జగన్మోహన్ రెడ్డి ప్రారంభించారు. మంగళవారం నర్సంపేట వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ మండల పార్టీ అధ్యక్షులు శాఖమూరి హరిబాబు ముఖ్య అతిథులుగా విచ్చేసి సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర జాయింట్ సెక్రెటరీ మోడెం ఎల్ల గౌడ్, ఖానాపూర్ మండల యూత్ అధ్యక్షుడు ఎలగందుల రాజు, మండల కిసాన్ సెల్ అధ్యక్షులు చెడిపాక ఉపేందర్, మండల ప్రధాన కార్యదర్శి పొదుపుగంటి మధుసూదన్ రావు, మండల ప్రచార కార్యదర్శి పసునూరి పులి వెంకన్న, మండల నాయకులు మండవ ప్రసాద్, దేవినేని వేణు,గ్రామ పార్టీ అధ్యక్షులుషేక్ లాల్ సాహెబ్, ఉపాధ్యక్షుడు బానోత్ వీరన్న,ప్రధాన కార్యదర్శి నరసయ్య, సమన్వయ కమిటీ అధ్యక్షుడు పల్లె రమేష్,సోషల్ మీడియా కోఆర్డినేటర్ చెడిపాక వినోద్ కుమార్, మాజీ వార్డ్ మెంబర్లు గట్ల సుదర్శన్, నారగాని సమ్మయ్య,షేక్ చాంద్ పాషా, మహాలక్ష్మి వెంకన్న, ఓర్సు యాకాంతం, సోమ దామోదర్, మాజీ సొసైటీ డైరెక్టర్ చెడిపాక రామస్వామి, మహిళ గ్రామ పార్టీ అధ్యక్షురాలు పొల్సాం ప్రమీల ఉపేందర్,మాజీ ఎంపిటిసిలింగిడి వెంకన్న, సీనియర్ నాయకులు కోడి శ్రీను,ఖాదర్ పాషా, గుండు సాంబయ్య, చెడిపాక యాకయ్య, ఎడెల్లి రమేష్,బొర్రా మల్లేష్, గుండగని జానయ్య, కొమ్ము ఐలయ్య, ఖమ్మం పాటి యాకన్న, కోడి శ్రీశైలం,కత్తెరపల్లి రాజు, కట్లోజు వెంకటేశ్వర్లు, పెద్దపెల్లి సంపత్, బ్రహ్మాచారి, ఖమ్మం జానీ,రేషన్ డీలర్లు అదిరాల కిషన్ రావు, ఎలంషెట్టి ప్రసాద్ , కదారి రమేష్ యువజన నాయకులు మహమ్మద్ నజీర్, నాగరాజు, సర్దార్, యాసీదు పాషా,మహేష్,వినయ్ తదితరులు పాల్గొన్నారు

## రాజీవ్ యువ వికాసం దరఖాస్తు పత్రాలను ప్రజా పాలన సేవా కేంద్రంలో అందజేయాలి

- **మున్సిపల్ కమిషనర్ రాజు**



రామకృష్ణాపూర్, ఏప్రిల్ 01 (జనంసాక్షి): తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకముగా ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ, ఈ బీసీ, ఈ డబ్ల్యూ ఎస్, కమ్యూనిటీ వర్గాల అభివృద్ధి కొరకు రాజీవ్ యువ వికాసం పథకమును ప్రవేశ పెట్టారని మున్సిపల్ కమిషనర్ ఒక ప్రకటనలో మంగళవారం తెలిపారు. పథకము లో లబ్ధి పొందుటకు ఇది వరకే మీ సేవలో ధరఖాస్తు చేసుకున్న వారు సంబంధిత డాక్యుమెంట్లను దరఖాస్తు ఫారముతో సహా క్యాతన్ పల్లి మున్సిపల్ కార్యాలయములో ఏర్పాటు చేసిన ప్రజా పాలన సేవా కేంద్రములో కార్యాలయ పని వేళలలో సమర్పించాలని కోరారు. ఇంకా ఎవరైనా దరఖాస్తు చేయని వారు ఏప్రిల్ పదిహేనవ తేదీ లోపు మీ సేవలో దరఖాస్తు చేసుకొని దరఖాస్తు ఫారము డాక్యుమెంట్లతో సహా ప్రజా పాలన సేవా కేంద్రములో సమర్పించాలని తెలిపారు.

## దేశంలోనే ఉచిత సన్న బియ్యం అందిస్తున్న మొట్టమొదటి రాష్ట్రంగా తెలంగాణ

- **యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జల రమేష్..**



భీమదేవరపల్లి, ఏప్రిల్ 01(జనం సాక్షి) : మంగళవారం రాష్ట్ర వ్యాప్తంగా పేద ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం కార్యక్రమాన్ని చేపట్టిన సందర్భంగా భీమదేవరపల్లి మండలం వంగర గ్రామంలో ఇట్టి ప్రారంభోత్సవ కార్యక్రమంలో సీనియర్ కాంగ్రెస్ నాయకులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా యూత్ కాంగ్రెస్ జిల్లా కార్యదర్శి గజ్జల రమేష్ మాట్లాడుతూ దేశంలోనే ఏ రాష్ట్రం కూడా ఉచితంగా సన్న బియ్యం పంపిణీ చేయడం లేదన్నారు. సన్న బియ్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని పేద ప్రజల తరపున రేవంత్ రెడ్డి కి పొన్నం ప్రభాకర్ కు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు వల్లాల రమేష్ సీనియర్ నాయకులు శ్రీరామోజు మొండయ్య చంద్రారెడ్డి గజ్జల సంజు, వల్లాల తిరుపతి మారం సతీష్, రాజయ్య ,కాల్వ సంపత్, రాజు ,పాల్గొన్నారు.

## సన్న బియ్యం కార్యక్రమం ప్రారంభించిన మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



నర్సంపేట ఏప్రిల్ 1 (జనం సాక్షి) : నర్సంపేట మండలం లక్నేపల్లి గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన (రేషన్ బియ్యం ) సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీ పాలాయి శ్రీనివాస్ ప్రారంభించారు. ఈ కార్యక్రమంలోనర్సంపేట మండల వర్కింగ్ కత్తి కిరణ్ లక్నేపల్లి గ్రామ పార్టీ అధ్యక్షుడు అయిలోని అశోక్ నర్సంపేట పిఏసిఎస్ మాజీ వైస్ చైర్మన్ పాలాయి రవికుమార్ . నర్సంపేట మండలం వైస్ ప్రెసిడెంట్ గజ్జి రాజు. లక్నేపల్లి యూత్ అధ్యక్షుడు గొడిశాల సురేష్ .నర్సంపేట మండలం యూత్ కాంగ్రెస్ మాజీ కార్యదర్శి సూదుల మహేందర్. చెన్నారావుపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ బు సిద్దెన రమేష్,తప్పెట రమేష్ .బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య. గౌడ్ బైరి మురళి. ,మైదం రాకేష్, కమతం వీరభద్రయ్య ,ఒర్రంకి వేణు ,కత్తి వేణు, కోల విజేందర్, కళ్ళం సంపత్ , గాదం రాజ్ కుమార్, నాన్న బోయిన రాజు, రాజులపాటి సూరయ్య ,కత్తి చిన్న కట్టయ్య, రాజులపాటిరాజు, మునిగాల రాజేందర్ ,సూత్రం కళ్యాణ్, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు మరియు తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ చారిత్రాత్మకం

◆ కట్కూరి దేవేందర్ రెడ్డి



**పరకాల, ఏప్రిల్ 1 (జనంసాక్షి):** తెలంగాణ రాష్ట్రంలోని తెల్లరేషన్ కార్డు కలిగిన నిరుపేదలకు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం చారిత్రాత్మకమని పరకాల మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు కట్కూరి దేవేందర్ రెడ్డి అన్నారు. మంగళవారం రోజున పరకాల నియోజకవర్గ శాసనసభ్యులు రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాలతో పరకాల మండలంలోని వివిధ గ్రామాల్లో తెలంగాణ రాష్ట్ర ప్రజా పాలన ప్రభుత్వానికి పాలాభిషేకం కార్యక్రమాన్ని నిర్వహించారు. పరకాల మండలంలోని నాగారం, పైడిపల్లి, కామారెడ్డిపల్లె గ్రామాల్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉపముఖ్యమంత్రి బట్టి విక్రమార్క , సివిల్ సప్లై మినిస్టర్ ఉత్తమ్ కుమార్ రెడ్డి, జిల్లా ఇంఛార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి, పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఈ కార్యక్రమంలో పరకాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చందుపట్ల రాజిరెడ్డి, డైరెక్టర్ దాసరి బిక్షపతి ఆయా గ్రామాల అధ్యక్ష, కార్యదర్శి కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు ప్రజలు మహిళలు పాల్గొని ప్రభుత్వ పెద్దలకు పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా దేవేందర్ రెడ్డి మాట్లాడుతూ దేశంలో తెలంగాణ రాష్ట్రంలో సరికొత్త అధ్యాయానికి శ్రీకారం చుట్టిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి  పేదలకు సన్న బియ్యం పథకం చరిత్రలో నిలిచిపోయే కార్యక్రమమని,పేద వారి ఆకలిని తీర్చే కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటే పేదవాడికి ప్రతిరోజు పండగేనని తెలిపారు.

## హీరా సుఖ జెండాను ధ్వంసం చేసిన దుండగులను శిక్షించాలి



**నెరడిగొండ ఏప్రిల్1(జనంసాక్షి):**గొండి ధర్మ గురువు హీరా సుఖ జెండాను ధ్వంసం చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని ప్రధాన్ సమాజ్ బోథ్ డివిజన్ ఉద్యమ కారులు నెరడిగొండ మండల అధ్యక్షులు ఉయిక గంగాధర్ కనక గణేశ్ ఇచ్చోడ మండల అధ్యక్షులు గెడం మదుకర్‌లు పేర్కొన్నారు. మంగళవారం రోజున ప్రధాన్ సమాజ్ సభ్యులు ఇచ్చోడ సిఐకి కలసి తేది ఇటీవల ఆదిలాబాద్ జిల్లా ఇంద్రవెల్లి మండలం కేస్లాపూర్ గ్రామ నాగోబా ఆలయములోని  గోండి ధర్మగురు హీరా సుఖ జెండాలను ధ్వంసం చేసిన దుండగులను వెంటనే అరెస్ట్ చేసి పూర్తి స్థాయి విచారణ జరిపించి  బాధితులను కఠినంగా శిక్షంచాలని ప్రధాన్ సమాజ్ బోథ్ డివిజన్ ఉద్యమకారులు డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మండడి నాగేశ్వర్ మాజీ సర్పంచ్ పూర్కా జంగుబాపు డైరెక్టర్ ఇచ్చోడ కనక శ్రీనివాస్ ఉయిక గంగాధర్ నేరడిగొండ  అధ్యక్షులు ఉత్తమ్ దుర్వ శ్రీహరి ఉపాధ్యాక్షులు ఉయాక బలిరామ్ కనక గణేష్  మండల అధ్యక్షులు కోవా అశోక్ గేడం మధుకర్ ఇచ్చోడ మండల అధ్యక్షులు తదితరులు పాల్గొన్నారు.

## తాడిచర్ల పెద్దమ్మ గుడి వద్ద బోరు

◆ డిఎంఎఫ్ టి నిధులతో



మల్హర్, ఏప్రిల్01(జనంసాక్షి) మండల కేంద్రమైన తాడిచర్ల గ్రామంలోని ముదిరాజుల ఆరాధ్య దైవం వారి కులాదేవత పెద్దమ్మ గుడి వద్ద బోరు వేశారు. తాడిచర్ల గ్రామంలోని నీటి కొరతను తీర్చటానికి డిఎంఎఫ్ టి నిధుల ద్వారా నాలుగు బోరుబావులు మంజూరు కాగా అందులో ఒక బోరు పిఏసిఎస్ చైర్మన్ ఇప్ప మొండయ్య చేతుల మీదుగా బోరు పనులు ప్రారంభించినారు. అనంతరం ఇప్ప మొండయ్య మాట్లాడుతూ ముదిరాజుల కుల దైవం పెద్దమ్మ గుడి వద్ద బోరు వేయడం చాలా ఆనందంగా ఉంది అని అన్నారు.ఈ కార్యక్రమంలో ముదిరాజ్ కుల పెద్దలు ఆకుల స్వామి, గోసుకుల లక్ష్మన్, ఆకుల నర్సింగం, ఆకుల పర్వతాలు,గ్రామ శాఖ కాంగ్రెస్ అధ్యక్షులు కేసారపు చంద్రయ్య,గుడి మాజి చైర్మన్, మాజీ వార్డు సభ్యులు కుంటసదానందం ముదిరాజ్,ఆకుల శ్రీను,మేనంసత్తిష్,రావుల ఆంజనేయులు,బొంతల శంకర్, చొప్పరి రాకేష్, కాంగ్రెస్ నాయకులు, ముదిరాజ్ కులస్తులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పాలనలో పేద ప్రజలకు మేలు



**నల్లబెల్లి, ఏప్రిల్ 01 (జనంసాక్షి):** కాంగ్రెస్ పాలనలోనే పేద ప్రజలకు మేలు జరుగుతుందని రంగాపురం కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు ములుక రాజేష్ అన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో బుధవారం అతను పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజేష్ మాట్లాడుతూ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అనేక సంక్షేమ పథకాలను ప్రవేశపెట్టి పేద ప్రజలకు అండగా ఉన్నారని తెలిపారు. సన్న బియ్యంతో పేద ప్రజల ఆకలి బాధలు తీరుతాయని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ మాజీ కార్యదర్శి ఓరుగంటి రాజు, కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు.

## మదర్ తెరిసా మీడియా ఎక్సలెన్సీ అవార్డు ప్రధాన



భూపాలపల్లి, ఏప్రిల్ 1 (జనం సాక్షి): జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని మదర్ తెరిసా ఎన్.జి.ఓ ఆధ్వర్యంలో  . కల్పలత కి మదర్ తెరిసా మీడియా ఎక్సలెన్సీ అవార్డు ప్రధానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా మదర్ తెరిసా మీడియా ఎక్సలెన్సీ అవార్డ్స్ చైర్మన్ బుర్ర కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ. కల్పలత ప్రార్థించే పెదవుల కన్నా సాయం చేసే చేతులు మిన్న  అను నినాదంతో  ముందుకు వెళుతూ మానవత దృక్పథాన్ని చాటినటువంటి ఆ మాతృమూర్తి సేవలను గుర్తించి ఈ అవార్డు ఇవ్వడం జరిగింది అని చైర్మన్ అన్నారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నిఖిల్ ,శివానంద, రాజకుమార్,కుమార్ నదీమ్, సంతోష్ లు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీ పేదలకు వరం

◆ ఏఎంసీ చైర్మన్ భీమ్ రెడ్డి



**నిర్మల్ రూరల్, ఏప్రిల్01,(జనంసాక్షి) :** ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చొరవతోనే సన్న బియ్యం పథకం ప్రవేశ పెట్టామని,.నిర్మల్ రూరల్ మండలం భాగ్యనగర్ గ్రామంలో నిర్మల్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ సోమ భీమ్ రెడ్డి మంగళవారం కార్యక్రమం ప్రారంభించారు. రాష్ట్రంలో సన్న బియ్యం పథకం అమలు పేదలకు వరమని భీమ్ రెడ్డి పేర్కొన్నారు. డిసిసి అధ్యక్షులు శ్రీహరి రావ్, ఇంచార్జీ మంత్రి సీతక్క ఆదేశాల మేరకు. జిల్లాలో సంక్షేమ పథకాలు ,సీసీ రోడ్లు, బీటీ రోడ్ల నిర్మాణాలు జరుగుతున్నాయని తెలిపారు.  నియోజకవర్గం వ్యాప్తంగా సన్న బియ్యం పథకం కింద లబ్ధిదారులకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున బియ్యం పంపిణీ జరుగుతుందని అయన అన్నారు. ఈ కార్యక్రమంలో నిర్మల్ మాజీ వైస్ ఎంపీపీ విలాస్ ,కుంట పద్మాకర్ ,నీలయిపేట మాజీ సర్పంచ్ సాయన్న,పాల్గొన్నారు.

## సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్



**నెరడిగొండ ఏప్రిల్1(జనంసాక్షి):**సన్న బియ్యం పక్కదారి పట్టకుండా పకడ్బందీగా అమలు చేయాలని బోథ్ ఎమ్మెల్యే అనీల్ జాదవ్ అన్నారు. మంగళవారం రోజున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకంలో భాగంగా మండల కేంద్రంలో నిర్వహించిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమానికి బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాధవ్ ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు.సన్న బియ్యం తూకం వేసి అర్హులైన లబ్దిదారులకు పంపిణీ చేశారు.సన్న బియ్యం పంపిణీలో  అవకతవకలకు పాల్పడకుండా జాగ్రత్తలు తీసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాథోడ్ సజన్ మాజీ సర్పంచ్ పెంట రమణ విడిసి చైర్మన్ రవీందర్ రెడ్డి, సంతోష్ సింగ్ మండల రెవెన్యూ అధికారి తహశీల్దార్ ఎంఎ కలిమ్ ఆర్ఐ నాగోరావు తదితరులు ఉన్నారు.

## నేడు మహనీయుల జయంతి ఉత్సవాల కమిటీ ఏర్పాటు



**భీమదేవరపల్లి,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** భీమదేవరపల్లి మండలం ములకనూర్‌లో మంగళవారం విశ్వశాంతి స్కూల్లో మహనీయుల ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి ఆధ్వర్యంలో దళిత బహుజన సంఘాల నాయకులతో సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సమావేశం ముఖ్య ఉద్దేశం ఈ నెల ఏప్రిల్ మాసంలో మహనీయుల జయంతి ఉత్సవాలు ఉన్నందున కమిటీ ఏర్పాటుకు నేడు గురువారం రోజున రెండు గంటలకు భీమదేవరపల్లి మండలంలోని పలు గ్రామాల నుంచి దళిత బహుజన సంఘాల నాయకులు విశ్వశాంతి స్కూల్లో హాజరై నూతన కమిటీలో పాల్గొని మహనీయుల జయంతి ఉత్సవాలు ఘనంగా నిర్వహించేందుకు, అందరూ పాల్గొని, విజయవంతం చేయాలని,అంబేద్కర్ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చెప్యాల ప్రకాష్,ఓ ప్రకటనలో తెలిపారు.ఈ సమావేశంలో ఉత్సవ కమిటీ చైర్మన్ మాట్ల వెంకటస్వామి,అంబేద్కర్ సంఘం రాష్ట్ర కార్యదర్శి కండే సుధాకర్,టీ ఎమ్మార్పీఎస్ హనుమకొండ జిల్లా ఉపాధ్యక్షులు అంబాల చక్రపాణి,అంబేద్కర్ సంఘం రాష్ట్ర అధికార ప్రతినిధి తూముల సదానందం,మాడుగుల అశోక్,ఎల్తూరి ప్రేమ్ రాజు,మాడుగుల స్వామి,ఎర్ర కార్తీక్,కొమ్ముల రవి, తదితరులు పాల్గొన్నారు.

## సన్న బియ్యం పంపిణీతో ఆనందంలో ప్రజలు





**భీమదేవరపల్లి,ఏప్రిల్ 01(జనంసాక్షి) :**తెలంగా ణ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని భీమదేవరపల్లి మండలం కేంద్రంలో మంగళ వారం ప్రతి గ్రామంలో కాంగ్రెస్ నాయకులు రేషన్ షాప్ వద్ద ఉగాది కానుకగా ప్రవేశపెట్టిన సన్న బియ్యం పథకాన్ని ప్రారంబించారు.ప్రజా పంపిణీ కార్యక్రమంల భాగంగా రేషన్ దుకాణాల్లో గడిచిన నెల వరకు ఒక్కొక్కరికి ఆరు కిలోల చొప్పున దొడ్డి బియ్యం సరఫరా చేస్తున్న విషయం తెలిసిందే.అయితే కాంగ్రెస్ ప్రభుత్వం ఏప్రిల్ నుంచి సన్న బియ్యం పంపిణీ చేయాలని భావించింది.ఉగాది రోజున ముఖ్యమంత్రి రేవంత్ రెండ్డి ఈ కార్యక్రమాన్ని ప్రారంభించగా,ఈ రోజు నుంచి రాష్ట్ర అంతటా సన్నబియ్యం పంపిణీతో పేద ప్రజలు సంతోషం వ్యక్తం చేస్తున్నారు.ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీలు బొజ్జపురి అశోక్ ముఖర్జీ,కోడూరి సరోజన, మాజీ ఉపసర్పంచ్ కొలుగూరి రాజు, కాంగ్రెస్ పార్టీ మండల యూత్ అధ్యక్షులు జక్కుల అనిల్,హుస్నాబాద్ నియోజకవర్గ అసెంబ్లీ వైస్ ప్రెసిడెంట్ పోగుల శ్రీకాంత్, కాంగ్రెస్ సీనియర్ నాయకులు మంగ రామచంద్రం,కొడకండ్ల శ్రీని వాస్ రెడ్డి,ఇట్టబోయిన నాగరాజు, గనబోయిన కొమురయ్య,గుడి కందుల సమ్మయ్య, తదిత రులు పాల్గొన్నారు.

# తెలంగ్ ప్రణవ్ జన్మదినం సందర్భంగా సాయి భోజన్

**బెల్లంపల్లి, ఏప్రిల్ 1, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని ప్రభుత్వ ఆసుపత్రిలో తెలంగ్ ప్రణవ్ జన్మదినము సందర్భంగా సాయి భోజన్ అన్నదానం మంగళవారం సనాతన ధర్మ బాయిజమ్మ సాయి భక్తి ప్రచార ధార్మిక సేవా ట్రస్ట్ ఆధ్వర్యంలో దాతలు తెలంగ్ విజయ, యశ్వంత్ కుటుంబీకుల ఆర్థిక సహకారంతో గర్భిణులకు బాలింతలకు, డయాలసిస్ రోగులకు, అన్నార్తులకు సాయి భోజన్ అన్నదానం చేసనట్లు ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి తెలిపారు. ఈ సందర్భంగా ఆస్పత్రిలోని, గర్భిణీలు, బాలింతలు, రోగులు, అన్నార్తులు, ఆసుపత్రి సిబ్బంది, సాయి భోజన్ అన్నదాన కార్యక్రమాన్ని వినియోగించుకున్నారు. వారందరూ అన్నదానం చేయడం పట్ల సంతృప్తి వ్యక్తం చేస్తూ, బాయిజమ్మ సాయి సేవా ట్రస్ట్ వారికి మరియు దాతలకు కృతజ్ఞతలు తెలిపారు. ట్రస్ట్ ద్వారా ఆకలితో ఉన్నవారిని అతిథి సత్కారంతో ఆదరిద్దాం, అన్నదానంతో తృప్తి పరుద్దాం అని ట్రస్ట్ వ్యవస్థాపకులు ప్రముఖ విద్యావేత్తలు డాక్టర్ కాంపల్లి శంకర్ - రాజేశ్వరి పిలుపునిచ్చారు. సేవే లక్ష్యం, సేవే



మార్గంతో ట్రస్ట్ కొనసాగుతుందని, మానవ సేవే మాధవ సేవ అని త్రవిద్య, శ్రవిద్య, త్రయాక్షర్ తెలిపారు. ఈ సేవా కార్యక్రమములో ట్రస్ట్ మేనేజర్ బొద్దున సతీష్, సభ్యులు జేరిపోతుల చంద్రకళ సేవకులు భోగే మధుకర్, మహేష్, తిరుపతి, దాతలు, తదితరులు పాల్గొన్నారు. బాయిజమ్మసాయి సేవా ట్రస్ట్ ద్వారా అన్నదానం, సాయం అందించాలని అనుకునేవారు ట్రస్ట్ మేనేజర్ 8106550532, ఫౌండర్స్ 9959269975, 9949041595సంప్రదించాలనికోరారు.

## అనాధ పిల్లలకు అండగా జన భవిత ట్రస్ట్

**చింతలమానేపల్లి ఏప్రిల్1 (జనంసాక్షి) :** మండల కేంద్రంలోని రుద్రాపూర్ గ్రామానికి చెందిన అనాధ పిల్లలకు అండగా నిలుస్తున్న జనభవిత ట్రస్ట్ మంగళవారం రోజున ట్రస్ట్ చైర్మన్ డోంగ్రే సురేష్ మాట్లాడుతూ నెల రోజుల క్రితం ఎన్నం సోనీ అని అమ్మాయి అనారోగ్య సమస్యతో మరణించడం జరిగింది ఆమెకు ఇద్దరు పిల్లలు ఉన్నారు అమ్మ మరణించడంతో అనాధగా మారిన ఇద్దరు పిల్లలు వారి అమ్మమ్మ ఇంట్లో ఉంటూ ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్నారు వారిని గమనించిన ట్రస్ట్ సభ్యులు వారి చదువుకొరకై మేము పై అధికారులతో మాట్లాడి వారికి అన్ని విధాలుగా సహాయ సహకారాలు అందిస్తామని తెలిపారు ఈ విషయం తెలుసుకున్న గ్రామస్తులు ట్రస్ట్ సభ్యులను అభినందించారు. ఈ కార్యక్రమంలో జన భవిత ట్రస్ట్ సభ్యులు కుమ్మరి శ్రీనివాస్,దుర్గం విజయ్ కుమార్,జంగప్పలి మహేందర్ డోంగ్రే సృజన్ ,పెరుగు వందన తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమ్మవారికి పంచామృత అభిషేకం

**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** మండలంలోని తాటికొండ గ్రామంలో గల శ్రీ కనక దుర్గ అమ్మవారి ఆలయంలో మంగళవారం మావురపు రాజశేఖర్ - గీత, రాపోలు శేషారెడ్డి ఆధ్వర్యంలో



పంచామృత అభిషేకం, అర్చన, ప్రత్యేక పూజలు అర్చకుడు జీడికంటి వరుణా చార్యులు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భక్తులతో అమ్మవారికి పంచామృతాభిషేకం చేయించి ప్రత్యేక పూజలు నిర్వ హించారు. ఈ కార్యక్రమానికి భక్తులు అధిక సంఖ్యలో హాజరై అమ్మవారినిదర్శించుకుని తీర్థప్రసాదాలు తీసు కున్నారు. ఈ కార్యక్రమంలో అర్చకుడు జీడికంటి వరు ణాచార్యులు,పండుగ రాజేశ్వర్, పండగ బుచ్చయ్య, పండుగ కనకయ్య, పర్శ రాజు, మావురపు రాజశేఖర్, ఎడమ నాగరాజు, అక్కెనపల్లి రాములు, పండుగ ఉప్పలయ్య, పోలు వికాస్, నారబోయిన గోపాల్, నీల శ్రీనివాస్, పండుగ రాజేందర్, పర్శ క్రాంతి,నారబోయిన వెంకటయ్య, కుసుమ రవి, మల్లాచారీ, మహిళలు, భక్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సరఫరాకు అంతరాయం

**చెన్నారావుపేట, ఏప్రిల్ 1(జనంసాక్షి):** నేడు బుధవారం విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందని విద్యుత్ నర్సంపేట ఆపరేషన్ డిఈ తిరుపతి, చెన్నారావుపేట విద్యుత్ ఏఈ జోగానంద్ లు మంగళవారం తెలిపారు. 33 కెవి చెన్నారావుపేట, 33 కెవి ఉప్పరపల్లి విద్యుత్ లైన్లలో మరమ్మత్తుల దృష్ట్యా మధ్యాహ్నం 2 గంటల నుండి సాయంత్రం 6 గంటల వరకు విద్యుత్ సరఫరాకు అంతరాయం ఉంటుందన్నారు. 33/ 11 కేవి అమీనాబాద్, 33/11 కెవి ఉప్పరపల్లి ఉప కేంద్రాలలోని విద్యుత్ వినియోగదారులు గమనించి సహకరించాలని వారు కోరారు.

## కల్పలతకు మదర్ థెరిసా అవార్డు



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** సామాజిక సేవాదృక్పాతంతో ముందుకెళ్తున్న కల్పలతకు మదర్ థెరిసా అవార్డు అందించారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని మదర్ థెరిసా ఎన్.జి.ఓ ఆధ్వర్యంలో కల్పలతకి మదర్ థెరిసా మీడియా ఎక్సలెన్సీ అవార్డ్ మంగళవారం నిర్వాహకులు ప్రధానం చేశారు. ఈ సందర్భంగా మదర్ థెరిసా మీడియా ఎక్సలెన్సీ అవార్డ్స్ చైర్మన్ బుర్ర కిరణ్ కుమార్ గౌడ్ మాట్లాడుతూ కల్పలత పేద పిల్లలకు తనవంతు సహాయ సహకారాలు అందిస్తూ ఆదర్శంగా నిలుస్తున్నారని, సేవా దృక్పాతంతో ముందుకు సాగుతున్న కల్పలత సేవలు గుర్తించి, ఈ అవార్డు అందజేయడం జరిగిందని తెలిపారు. కల్పలత రానున్న రోజుల్లో మరిన్ని సేవలు అందించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు నిఖిల్, శివానంద, రాజకుమార్, కుమార్, నదీమ్, సంతోష్లు పాల్గొన్నారు.

# మెరుగైన బొగ్గు ఉత్పత్తి సాధించాం

◆ సింగరేణి జీఎం రాజేశ్వర్ రెడ్డి



**జయశంకర్ భూపాలపల్లి బ్యూరో, (జనంసాక్షి):** భూపాలపల్లి సింగరేణి ఏరియాలో మెరుగైన బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి తెలిపారు. భూపాలపల్లి సింగరేణి జిఎం కార్యాలయం సమావేశం మందిరంలో మంగళవారం ఉత్పత్తి, ఉత్పాదకత పై నెలవారీ సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి హాజరై మాట్లాడుతూ మార్చిలో బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 6.39 లక్షల టన్నులు కాగా, 5.14 లక్షల టన్నుల బొగ్గు ఉత్పత్తి సాధించడం జరిగిందని, మొత్తంగా 80శాతం ఉత్పత్తి సాధించినట్లు తెలిపారు. రోజువారీగా యావరేజి 16,592 టన్నులు బొగ్గు ఉత్పత్తి జరుగుతుందని,6.39 లక్షల టన్నులు బొగ్గు రవాణా లక్ష్యం కాగా, 3.89 లక్షల టన్నులు బొగ్గు రవాణా అవుతుందని తెలిపారు. అదే విధంగా ఏప్రిల్లో ఏరియా లక్ష్యం 3.85లక్షల టన్నులు ఉందని, లక్ష్యం దిశగా పని చేస్తామని ఆయన చెప్పారు. ఈ సమావేశంలో కేటికే ఓసి-2 ప్రాజెక్ట్ అదికారి టి వెంకటరామ రెడ్డి, ఏజెంట్-1 గ్రూప్ జై వెంకటరమణ, ఏజీఎం జ్యోతి, కేటికే ఓసి-3 పిఓ భిక్షమయ్య, సివిల్ డిజిఎం రవికుమార్, ఎఫ్ ఏ డిజిఎం సిజే సురేఖ, వర్క్ షాప్ డిజిఎంఅరుణ్ ప్రసాద్, పర్సనల్ మేనేజర్ కావూరి మారుతి ఇతర అధికారులు పాల్గొన్నారు.

# ప్రజా ఆరోగ్య రక్షణ ప్రభుత్వ లక్ష్యం

◆ నూకల బాల్ రెడ్డి



**బచ్చన్నపేట ఏప్రిల్ 1 (జనంసాక్షి):** తెలంగాణ ప్రభుత్వం పేద ప్రజల కడుపు నింపడానికి రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ చేపట్టిందని కాంగ్రెస్ పార్టీ బచ్చన్నపేట మండల అధ్యక్షులు నూకల బాల్ రెడ్డి మండల యూత్ అధ్యక్షులు ఎద్దు హరీష్ అన్నారు. మంగళవారం మండలంలోని బండ నాగారం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ప్రజల ఆరోగ్య రక్షణ కోసం రేషన్ షాపుల్లో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమం ప్రతిష్టాత్మకంగా చేపట్టిందని అది మంచి నిర్ణయమని ప్రజల నుండి మంచి ఆదరణ ఉందని అన్నారు.ప్రజా ప్రభుత్వం ప్రజల కోసం మున్ముందు ఇలాంటి కార్యక్రమాలు మరెన్నో చేపడుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు శ్రీధర్ రెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు రాజేష్ ఖన్నా, లక్ష్మాపూర్ గ్రామ శాఖ అధ్యక్షులు ప్రవీణ్, ఇజ్జగిరి రాములు, సురేందర్ రెడ్డి, సీనియర్ కాంగ్రెస్ నాయకురాలు సబాదు నరసమ్మ, రమేష్ రెడ్డి, బాబు, సుధాకర్ రెడ్డి, సురేష్, రేషన్ డీలర్ సుధాకర్, తదితరులు పాల్గొన్నారు.

## సమస్యలు పరిష్కరించాలని ఎంఎల్ఏకు వినతి పత్రం



**ఆదిలాబాద్ ప్రతినిది, (జనంసాక్షి) :** ఎన్నో ఏండ్లుగా ఎదుర్కుంటున్న తమ సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ఖానాపూర్ ఎంఎల్ఏ వెద్మ బొజ్జును ఆదిలాబాద్ జిల్లా అవుట్ సౌర్సింగ్ జేఏసీ నాయకులు కలిసి తమ సమస్యలను వివరించారు.ఎన్నో సంవత్సరాలనుంచి ఔట్ సౌర్సింగ్ విధులు నిర్వర్తిస్తున్నామని ఇప్పటికి తమ సమస్యలు పరిష్కారం కావడం లేదని ఉద్యోగులు MLA దృష్టికి తీసుకెళ్లారు. వెంటనే తమకు న్యాయం చేయాలని ఎంఎల్ఏను కోరారు. ఈ సందర్బంగా ఉద్యోగులు మాట్లాడుతూ ఏజెన్సీ విధానాన్ని రద్దు చేసి కార్పొరేషన్ ద్వారానే వేతనాలు చెల్లించాలని అదే విదంగా మహిళలకు వేతనం కూడిన ప్రసూతి సెలవలు ఇవ్వాలని మరియు HR పాలసీ అమలు చేయాలనీ అదే విదంగా అవుట్ సౌర్సింగ్ ఉద్యోగి మరణిస్తే వారి కుటుంబానికి పది లక్షల ఎక్సగ్రేసియా ఇవ్వాలని, ఆ కుటుంబంలో ఒకరికీ ఉద్యోగం ఇవ్వాలని కోరారు. అందుకు ఎంఎల్ఏ సానుకూలంగా స్పందించి మీ సమస్యలను CM దృష్టికి తీసుకెళ్ళి తప్పకుండా న్యాయం చేస్తానని వారికి భరోసా ఇచ్చారు.కార్యక్రమంలో ఔట్సోర్సింగ్ జేఏసీ అదిలాబాద్ జిల్లా అధ్యక్షులు బండ శ్రీను ప్రధాన కార్యదర్శి అగ్గిమల్ల స్వామి రాష్ట్ర అవుట్సోర్సింగ్ జేఏసీ ఉపాధ్యక్షులు రామగిరి సంతోష్, ఉపాధ్యక్షులు గుమ్ముల నరేష్ కోశాధికారి దువాస గోపాల్ సతీష్ సంఘర్ష్ రెడ్డి తదితర నాయకులు పాల్గొన్నారు.

## జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో అన్నదానం



**బెల్లంపల్లి, ఏప్రిల్ 1, (జనంసాక్షి) :** బెల్లంపల్లి పట్టణంలోని కాంటా చౌరస్తా పల్లెటూరి బస్టాండ్ వద్ద మంగళవారం జనహిత సేవా సమితి ఆధ్వర్యంలో మాజీ కౌన్సిలర్ భరద్వాజ్ కరుణా బాయి 4వ వర్ధంతి సందర్భంగా అన్నదానం చేపట్టారు. ఈసందర్భంగా జనహిత సేవా సమితి అధ్యక్షుడు ఆడెపు సతీష్ మాట్లాడుతూ అన్ని దానాల్లోకి అన్నదానం గొప్పదని, ఆకలితో ఉన్నవారి ఆకలి తీర్చడం సంతోషంగా ఉందని, దాతల సహకారంతో జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం ఉగాది సందర్భంగా 2012 ఏప్రిల్ 13న ప్రారంబించామన్నారు. దాతల సహకారంతో ప్రతి బుధవారం అన్నదాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని, నేడు 326 వ సారి దాతల కోరిక మేరకు దాత కీ.శే. భరద్వాజ్ కరుణా బాయి (మాజీ కౌన్సిలర్) గారి 4వ వర్ధంతి సందర్భంగా ఆమె జ్ఞాపకార్థం ఆమె కుటుంబ సభ్యుల సహకారంతో యాచకులకి, నిరుపేదలు, కూలీలు, చిరువ్యాపారులు, బాటసారులకి ఒక పూట ఆకలి తీర్చేందుకు అన్నదాన కార్యక్రమం నిర్వహించమన్నారు. ఈ అన్నదాన కార్యక్రమం ద్వారా సుమారు 180 మందికి అన్నదానం చేశామన్నారు. ఈ జనహిత అన్నపూర్ణ అన్నదాన కార్యక్రమం విజయవంతం కోసం మరింత మంది దాతలు ముందుకు రావాలని, సహాయ సహకారాలు అందిస్తున్న దాతలందరికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో దాత బెల్లంపల్లి పట్టణ మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ భరద్వాజ్ శంకర్ సింగ్, మాజీ కౌన్సిలర్ గెల్లి రాజలింగు, దాత కుటుంబ సభ్యులు మహేందర్ సింగ్, శివ సింగ్, కుటుంబ సభ్యులు, జనహిత సేవా సమితి గౌరవ సలహాదారులు కందుల రాజన్న, కార్యవర్గ సభ్యులు నిచ్చకోల గురుస్వామిపాల్గొన్నారు.

# తాడిచర్ల ఓసిపిని సందర్శించిన జెన్కో సిఅండ్ఎండి

- సందీప్ కుమార్ సుల్తానియా
- డేంజర్ జోన్ ఇళ్ల సేకరణకు చర్యలు తీసుకోండి
- సానుకూలంగా స్పందించిన జెన్కో సిఎండి





**మల్హార్, ఏప్రిల్ 01(జనంసాక్షి) :** జయశంకర్ భూపాలపల్లి జిల్లా మల్హార్ రావు మండల కేంద్రమైన తాడిచర్ల లోని టిజి ఓసీపీ బ్లాక్ 01బొగ్గు గనిని మంగళవారం టీజి జెన్కో సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా సందర్శించారు. ఈ సందర్భంగా వారు ఓసిపి వ్యూ పాయింట్ వద్దకు వెళ్లి మైన్ స్థితిగతులతో పాటు తాడిచెర్లలోని డేంజర్ జోన్ పరిసర ప్రాంతాన్ని వ్యూ పాయింట్ వద్ద నుండి పరిశీలించారు. ఈ సందరంగా ఆయన జెన్కో, ఏఎంఆర్ అధికారులను మైన్ గురించి పలు వివరాలు అడిగి తెలుసుకున్నారు. ఈ ఏడాది బొగ్గు ఉత్పత్తి నిర్దేశించిన లక్ష్యాన్ని చేరుకోవడం పట్ల అధికారులను అభినందించారు. మైనింగ్ ఆవరణలో మొక్కలు నాటారు. ఈ సందర్భంగా తాడిచెర్ల డేంజర్ జోన్ గృహాల సేకరణకు తక్షణమే చర్యలు తీసుకోవాలని స్థానిక భూనిర్వాసితులు సిఎండి సందీప్ కుమార్ సుల్తానియాకు వినతిపత్రం అందజేశారు. ఓసిపి బ్లాస్టింగ్ వల్ల తమ ఇండ్లు కూలిపోతున్నాయని వెదజల్లే దుమ్ము ధూళి కారణంగా అనారోగ్య బారిన పడుతున్నామని వెంటనే డేంజర్ జోన్ గృహాల సేకరించి సురక్షిత ప్రాంతాలకు తరలించేందుకు చర్యలు చేపట్టాలని వినతిపత్రం అందజేశారు. సిఎండి సందీప్ కుమార్ సుల్తానియా గృహాల సేకరణకు సానుకూలంగా స్పందించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్ ఎండి మహేష్ రెడ్డి, సీఈఓ డివిల్ఆర్ కె ప్రసాద్, ఏఎమ్ఆర్ వైస్ ప్రెసిడెంట్లు విశ్వనాథరాజు, శ్రీధర్, కేటిపిపీ సీఈ ప్రకాష్, జెన్కో ఏజెంట్ జీవకుమార్, జిఎం మోహన్రావు, అడిషనల్ కలెక్టర్ అశోక్ కుమార్, సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ రవికుమార్, ప్రాజెక్టు హెడ్ ప్రభాకర్ రెడ్డి,జనరల్ మేనేజర్ కెఎస్ఎన్ మూర్తి, జెన్కోపిఆర్ఓ మల్లేష్, ఏమ్మార్ అధికారులు పాల్గొన్నారు. కాగా కాటారం డిఎస్పీ రామ్మోహన్ రెడ్డి,సిఐ నాగార్జున రావు, కొయ్యూరు ఎస్ఐ వడ్లకొండ నరేష్‌ల ఆధ్వర్యంలో బందోబస్తు నిర్వహించారు.

# సన్న బియ్యం నిరు పేదలకు వరం

- నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్



**చెన్నారావుపేట, ఏప్రిల్ 1(జనంసాక్షి):** సన్న బియ్యం నిరు పేదలకు వరం లాంటిదని నర్సంపేట మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్ అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మండలంలోని అమీనాబాద్, అక్కల్ చెడ, ఉప్పరపెల్లి, పాపయ్యపేట, బోజేర్వు గ్రామాల్లోని రేషన్ షాపుల్లో ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదేశాల మేరకు ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతీ పేదవాడి కడుపు నింపడమే ప్రజా ప్రభుత్వ ధ్యేయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యాన్ని రేషన్ షాపుల్లో ఇవ్వడం చరిత్రలో నిలిచిపోయిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ మండల అధ్యక్షులు భూక్య గోపాల్ నాయక్, జిల్లా కార్యదర్శి మొగిలి వెంకట్ రెడ్డి, మాజీ ఎంపీపీ కేతిడి వీరారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి మంద యాకయ్య గౌడ్, మండల వర్కింగ్ ప్రెసిడెంట్ లు సిద్దన రమేష్, తప్పెట రమేష్, గిర్ధావర్ మహమ్మద్ రషీద్, నర్సంపేట మార్కెట్ డైరెక్టర్ చీర అశోక్, కిసాన్ సెల్ మండల అధ్యక్షులు సంపత్ రెడ్డి, బుర్రి ఉమాశంకర్, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు భూక్య భాస్కర్, నర్సంపేట మండల వర్కింగ్ ప్రెసిడెంట్ కత్తి కిరణ్ గౌడ్, మైనారిటీ సెల్ అధ్యక్షులు మహమ్మద్ అమీరోద్దీన్, మాజీ సర్పంచ్ తూటి పావని రమేష్, యువజన కాంగ్రెస్ మండల అధ్యక్షులు బండి హరీష్, ఆయా గ్రామాల కాంగ్రెస్ అధ్యక్షులు పులిశేరు రాజేందర్, వట్టె తిరుపతి రెడ్డి, కంచ ప్రభాకర్, భిక్షపతి, మాజీ ఉపసర్పంచ్ కాసాని రమేష్, సతీష్, కరుణాకర్, అందె వెంకటేశ్వర్లు, పెరుమాండ్ల మల్లారెడ్డి, బల్గురి నరేందర్ రెడ్డి, వట్టె శ్రీనివాస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

# రేషన్ షాపుల ముందు నరేందర్ మోడీ ఫోటో పెట్టకపోతే నిరసనలు చేస్తాం

- శ్రీ రామోజీ శ్రీనివాస్ బిజెపి మండల అధ్యక్షులు



**భీమదేవరపల్లి,ఏప్రిల్ 01(జనంసాక్షి) :** రేషన్ షాపుల ముందు నరేంద్రమోడీ ఫోటో పెట్టక పోతే నిరసన కార్యక్రమాలు చేపడతామని బీజేపీ మండల అధ్యక్షుడు శీరామ్జెజు శీనివాస్ పేర్కొన్నారు. భీ మదేవ రపల్లి మండలం ములకనూలో మంగళవారం అయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్ర మోడీ తెలంగాణ రాష్ట్రంలో పేద బడుగు బలహీన వర్గాల కోసం ప్రతిష్టాత్మకంగా పేద ప్రజలకు ఒక్కకిలోకి నలుబై రూపాయలు వెచ్చించి ప్రజలకు అందిస్తున్నా, నరేంద్రమోడీ ఫోటో పెట్టకపోవడం చాలా దుర్మార్గమైన ప్రభుత్వమని మండిపడ్డారు. కేవలం రాష్ట్ర ముఖ్యమంత్రి స్థానిక ఎమ్మెల్యే మంత్రి పోన్నం ప్రభాకర్ ఫోటోలు డీలర్ షాపుల వద్ద ఫ్లెక్సీలు కట్టడం ఏంటి అని ప్రశ్నిం చారు. భీమదేవరపల్లి ఎమ్మార్వోను నరేంద్ర మోడీ ఫోటోలు పెట్టాలని మేము కోరగా,మాకు ఎలాంటి సమాచారం లేదు స్టేట్ గవర్నమెంట్ నుంచి మాకు కూడా కరెక్ట్ సమాధానం లేదు అని తహశీల్దారు తెలిపారు. అనంతరం నరేంద్ర మోడీ ఫోటో లేకపోవడం వలన కొన్ని రేషన్ షాపుల ముందుకు వెళ్లి ఫ్లెక్సీలు తొలగించడం జరిగిందని అన్నారు. కొన్ని గ్రామాలకు వెళ్లి రేషన్ షాప్ డీలర్లతో షాపుల వద్ద నరేంద్రమోడీ ఫోటో ఏర్పాటుచేసి కొబ్బరికాయలు కొట్టి ప్రజలకు సన్న బియ్యం పంపిణీ గురించి వివరించామని తెలిపారు. ఇప్పటికైనా ప్రజలకు ప్రధానమంత్రి నరేంద్ర మోడీ సన్నబియ్యం పథకం గురించి ప్రజలకు కాంగ్రెస్ ప్రభుత్వం వివరించాలని అన్నారు. రాష్ట్రంలో అధికారం ఉందని కదా అని ప్రజలు మభ్య పెట్టడం కరెక్ట్ కాదు రాబోయే రోజుల్లో అన్ని గ్రామాలలో నరేందర్ మోడీ ఫోటో రాష్ట్ర ప్రభుత్వం కేటాయించకపోతే భారతీయ జనతా పార్టీ భీమదేవరపల్లి మండల శాఖ ద్వారా అన్ని రేషన్ షాప్ లో ముందు నరేంద్ర మోడీ ఫోటో ఏర్పాటు చేస్తామని కాంగ్రెస్ ప్రభుత్వాన్ని హెచ్చరిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో సిద్దిపేట జిల్లా కౌన్సిల్ మెంబర్ పైడిపెల్లి పృథ్వీరాజ్, సీనియర్ నాయకులు దొంగల కొమురయ్య, ప్రధాన కార్య దర్శి గండెల్ని సదానందం,మండల ఉపాధ్యక్షుడు దొంగల వేణు,ఓబీసీ మోర్చా అధ్యక్షులు దొంగల రాణా ప్రతాప్, శక్తి కేంద్రం ఇన్చార్జులు బైరి సదానందం శనిగరపు ఐలయ్య కాలేరు వికాస్ బొల్లంపల్లి శ్యామ్, బొజ్జపురి పృథ్వీరాజ్,కత్తుల విజయ్,పట్ల అఖిల్,పాల్గొన్నారు.

# జై స్వామినాథన్ కాంగ్రెస్ మండల ఇంచార్జ్‌గా కొలిపాక సతీష్




**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** ఏఐసీసీ అద్వర్యంలో ఏర్పాటు చేస్తున్న జై బాపు, జైభీమ్ , జై సామ్విధన్ కార్యక్రమానికి హుస్నాబాద్ నియోజకవర్గంలోని భీమ్ దేవరపల్లి కాం గ్రెస్ మండల ఇంచార్జ్‌గా స్టేషన్ఘనపూర్ నియోజకవర్గానికి చెందిన కొలిపాక సతీష్‌ని నియమించడం జరిగింది. ఈ సంద ర్భంగా కొలిపాక సతీష్ మాట్లాడుతూ తనపై నమ్మకంతో ఈ పదవి అప్పగించిన ఏఐసీసీ అధ్యక్షులు ఖర్గే, సోనియాగాంధీ, రాహుల్ గాంధీక, ప్రియాంక గాంధీ, రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షుడు మహేష్ గౌడ్, రాష్ట్ర వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, రాష్ట్ర బీసీ సంక్షేమ రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి,ఏఐసీసీనాయకులు చల్లా వంశీ చందర్ రెడ్డి, వరంగల్ ఎంపీ కడియం కావ్య,ఎమ్మెల్యే కడియం శ్రీవారి లకు కొలిపాక సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

# కుంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకోవాలి



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** మండలంలోని ఇప్పగూడెం గ్రామంలో ఉన్నటువంటి పెట్టకుంటను ధ్వంసం చేసిన వారిపై చర్యలు తీసుకుని తమకు న్యాయం చేయాలని గ్రామ దళిత రైతులు కోరుతున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ దళిత కుటుంబాలకు చెందిన తమకు సర్వే నెంబర్ 652లో 150 ఎకరాల భూమి కలదని, దానిలో 40 ఎకరాల భూమిలో తెట్టకుంట కలదని అన్నారు. కుంట కింద 40 దళిత కుటుంబాల రైతులం గత50 సంవత్సరాలుగా భూమి సాగుచేసుకుంటూ,ఈకుంట ద్వారానే ఒక పసల్ పండించుకుని జీవనం సాగిస్తున్నామని అన్నారు. ఈ మధ్యకాలంలో కొందరు వ్యక్తులు కుంటను ధ్వంసం చేశారని, అట్టి వ్యక్తులపై అధికారులు చర్య లు తీసుకొని, ఇదే కుంట ద్వారా తమకు సాగు నీరు అందించి న్యాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో రైతులు నౌండ్ల గట్టు మల్లు, బొంకూరి మల్లయ్య, బొంకూరి మహేష్,బొంకూరి యాదగిరి,కమలమ్మ,పాల బిక్షపతి, గద్దల గట్టు మల్లు,గుండె లక్ష్మి, గుండె అనిల్, గుండె అశోక్, నౌండ్ల ప్రశాంత్, కిరణ్, ఏలియా, బాబు, శ్రీనివాస్, జయరాజ్, శ్రీనివాస్, నరసయ్య, ఎల్లయ్య, యాకూబ్, దైద రాజు, బొంకూరి ప్రశాంత్ తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్య మహిళా క్లినిక్‌లో పర్యటించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి



**వరంగల్ ఎంజీఎం, ఏప్రిల్ 1(జనంసాక్షి):** జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి సాంబశివరావు వరంగల్ పట్టణ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం కీర్తి నగర్ ఆరోగ్య మహిళా క్లినిక్‌లో పర్యటించి వైద్య సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి, సమయపాలన గురించి వివరించడం జరిగినది. ప్రభుత్వం నిర్దేశించిన లక్ష్యాలను చేరుకోవాలని మాతా శిశు సంరక్షణ, ప్రభుత్వ హాస్పిటల్‌లో డెలివరీలు, వ్యాధి నిరోధక టీకాలు, అందించాలని కోరినారు. సంక్రమిత వ్యాధులు, అసంక్రమిత వ్యాధులు నిర్ధారణ పరీక్షలు చేయించి తగు చికిత్సలు అందించాలని కోరినారు. ప్రజలు వైద్య ఆరోగ్యశాఖ సిబ్బంది సూచనలు పాటిస్తూ ఆరోగ్యంగా ఉండడానికి ప్రయత్నం చేయాలని తెలిపినారు. ఏమైనా ఆరోగ్య సమస్యలు వచ్చినట్లయితే వెంటనే వైద్య సిబ్బంది ద్వారా తగు చికిత్సలు తీసుకోవాలని కోరినారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు మరియు పల్లె దవఖానాలు ప్రజల ఆరోగ్య అవసరాలకు నిర్మించినారు. కాబట్టి సిబ్బంది సమయపాలన పాటించి ప్రజలకు నాణ్యమైన ఆరోగ్య సేవలు అందించాలని కోరినారు. వైద్యాధికారులు మరియు సిబ్బంది ప్రజలకు అందించవలసిన సేవల గురించి సిబ్బంది విధుల గురించి తగిన సూచనలు చేయడం జరిగినది. సమయపాలన పాటించని ఉద్యోగులపై చర్యలు ఉంటాయని తెలిపినారు. ఎండాకాలంలో వచ్చే ఆరోగ్య సమస్యలు నీళ్ల విరోచనాలు, బంక విరోచనాలు, అంటువ్యాధులు,వడ దెబ్బ గురించి తీసుకోవల్సిన జాగ్రత్తల గురించి ప్రజలలో అవగాహన కల్పించాలని మరియు ఎలాంటి వ్యాధులకు గురి అయిన వెంటనే వారికి తగిన చికిత్సలు అందించాలని కోరినారు. ఎండాకాలంలో ప్రతి ఆయుష్మాన్ ఆరోగ్య మందిరాలలో మరియు ఆరోగ్య కేంద్రాలలో ఓఆర్ఎస్ ప్యాకెట్లు ORS కార్నర్ పెట్టాలని తెలిపినారు. మరియు గడువు దాటి పోయిన మందులు ఏమైనా ఉంటే వెంటనే వాటిని డిస్పోజేయాలని కోరినారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారిని Dr. జాబిలి, డిప్యూటీ డెమో అనిల్ కుమార్, ఎల్డి కంప్యూటర్ నాగరాజు, వైకుంఠం మరియు వైద్య సిబ్బంది మొదలగు వారు పాల్గొన్నారు.

# ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం





**గణపురం ,ఏప్రిల్ 01 (జనంసాక్షి):** ప్రజా ప్రభుత్వంలో పేద కుటుంబాలందరికీ సన్నబియ్యం అంది స్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఘనపూర్ మండల కేంద్రంలో మంగళవారం రేషన్ షాపు 3లో ఏర్పాటు చేసిన సన్నబియ్యం పంపిణీ కార్యక్రమంలో అధికారులతో కలిసి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే హాజరై, ప్రజలకు సన్నబియ్యం పంపిణీ చేశారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో మాట్లాడుతూ. ఎన్నికలకు ముందు ఇచ్చిన మాట ప్రకారం ప్రతీ నిరుపేద కుటుంబానికి సన్నబియ్యం పంపిణీ చేస్తామని ఎమ్మెల్యే తెలిపారు. రేషన్ కార్డులోని ఒక్కో కుటుంబ సభ్యునికి ఆరు కిలోల చొప్పున సన్నబియ్యంను అందించారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ సంవత్సరంన్నర కాలంలో సీఎం రేవంత్ రెడ్డి చేసి చూపెట్టారని ఎమ్మెల్యే అన్నారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని తెలిపారు.శ్రీమంతుల ఇళ్లలో తిన్నట్లే.. పేద ప్రజలు కూడా ప్రతిరోజూ సన్నబియ్యం తినేలా చేయాలనే సంకల్పంతోనే రాష్ట్రంలోని మూడు కోట్ల మంది ప్రజలకు ఉచితంగా సన్న బియ్యం అందించే పథకాన్ని ప్రారంభించామని చెప్పారు.అనంతరం ఘనపూర్ మండలంలోని సిఎం రిలీఫ్ ఫండ్ 26 మంది లబ్దిదారులకు రూ. 8,36,000/చెక్కులను లబ్దిదారులకు పంపిణీ చేశారు. ఆసుపత్రిలో వైద్యము చేయించుకొని డబ్బు లేక అవస్థలు పడుతున్న నిరుపేద కుటుంబాలను ఆదుకోవడానికి కాంగ్రెస ప్రభుత్వం సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను ఎప్పటికప్పుడు ప్రజలకు అందజేస్తుందని ఎమ్మెల్యే అన్నారు.ఈ కార్యక్రమములో జిల్లా పౌరసరఫరాల శాఖ మేనేజర్ రాములు, డీఎస్ఓ శ్రీనాథ్,హసీల్దార్ మధురకవి సత్యనారాయణ స్వామి, వ్యవసాయ మార్కెట్ వైస్ చైర్మన్ రేపాక రాజేందర్, మార్కెట్ కట్యూరి డైరెక్టర్ శ్రీనివాస్, పిఏసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్, యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులుదూడపాక శంకర్ , మాజీ వైస్ ఎంపీపీ వీడిది నేని అశోక్, సుంకరి సుధాకర్రెడ్డి, మండల అధికార ప్రతినిధి మామిండ్ల మల్లికార్జున్, మాజీ ఎంపీటీసీ మోటు పతులు శివశంకర్, ముత్యాల రాజయ్య, మండల కాంగ్రెస్ పాల్గొన్నారు.

# సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదు

- బిఆర్ఎస్వీ మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్



**స్టేషన్ ఘన్పూర్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** హైదరాబాద్ లోని సెంట్రల్ యూనివర్సిటీ భూముల జోలికొస్తే ఊరుకునేది లేదని భారత రాష్ట్ర సమితి అనుబంధ విద్యార్థి విభాగం బిఆర్ఎస్వీ స్టేషన్ ఘనపూర్ మండల అధ్యక్షుడు బోంకూరి మహేష్ హెచ్చరిం చారు. అనంతరం మండల కేంద్రంలోని ముఖ్య నాయ కుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరైన మహేష్ మాట్లాడుతూ కాంగ్రెస్ రాష్ట్ర ప్రభుత్వం, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీలో 400 ఎకరాల భూములను వేలం వేసి ఇతర ప్రైవేట్, కార్పొరేటు కంపెనీలకు అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారని ఆరోపించారు. విద్యార్థులు శాంతియుతంగా ధర్నాలు చేస్తుంటే విద్యార్థులపైనఅక్రమంగా లాఠీచార్జిచేయిస్తూ వారిని అరెస్టులు చేపిస్తున్నారని అన్నారు. ప్రభుత్వా నికి చిత్తశుద్ధి ఉంటే తెలంగాణ రాష్ట్రంలో ఇబ్బందులు పడుతున్న విద్యార్థుల సమస్యలు పరిష్కరించి,విద్యా ర్థులకు మౌలిక సదుపాయాలు కల్పించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలోని విద్యాశాఖ మంత్రి లేకపోవడం, విద్యాశాఖ తన దగ్గరే ఉంటుందని స్వయంగా ముఖ్య మంత్రి అన్నాడని, రాష్ట్రంలోని విద్యావ్యవస్థను నాశ నం చేసి ప్రైవేట్, కార్పొరేట్ చేతిలో అప్పచెప్పే ప్రయత్నం చేస్తున్నారన్నారని అన్నారు. పెండింగ్లో ఉన్నటు వంటి స్కాలర్ షిప్ , ఫీజు,ఫీజు రీయింబర్స్ మెంట్ను వెంటనే విడుదల చేయాలి అన్నారు. ప్రభుత్వ యూని వర్సిటీలకు అధిగనిధులు కేటాయించి వాటిని అభివృ ద్ధి చేయాలని అన్నారు. అరెస్టు చేసినా విద్యార్థులను విడుదల చేయాలని,లేదంటే పెద్ద ఎత్తున బిఆర్ఎస్, బిఆర్ఎస్వీ ఆధ్వర్యంలోని ఉద్యమాలు చేస్తామని అన్నారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్వి నాయకులు జీడి మోష, చాగంటి రమేష్, గూగిల్ల ప్రదీప్,కలకోటి అఖిల్, బొంకు రి ప్రవీణ్ తదితరులు పాల్గొన్నారు.

# యువత జాతి సంరక్షణపై దృష్టి సారించాలి

- హాఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్ ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** యువత జాతి సంరక్షణపై ప్రత్యేక దృష్టి సారించాలని, చెడు వ్యసనాలను వీడి భక్తి మార్గంలో కొనసాగాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం శ్రీ ఆంజనేయ విజయ యాత్రలో బొజ్జు పటేల్ పాల్గొని ప్రసంగించారు. జంగల్ హనుమాన్ ఆలయం నుండి ఆరంభమైన విజయ యాత్ర ఎన్టీఆర్ చౌరస్తా వద్ద జెండా ఆవిష్కరణ అనంతరం ఏర్పాటు చేసిన ప్రత్యేక సమావేశంలో ఆయన మాట్లాడారు. భారతదేశం ప్రపంచంలోనే అన్ని దేశాలు ఇష్టపడే దేశమని, అన్ని మతాలకు చోటు కల్పించిన దేశమని బొజ్జు పటేల్ అన్నారు. ఎవరి మతానికి వారు అతీతులని, ఎవరి జాతి సంరక్షణ వారు చేయవలసిందిగా ఈ సందర్భంగా నొక్కి చెప్పారు. యువత భక్తి మార్గంలో పయనిస్తూ శాంతియుత వాతావరణంలో తమ లక్ష్యాలను ఛేదించే దిశగా ముందుకు సాగాలని అన్నారు. భక్తి మార్గంలో భాగంగా దీక్షలు తీసుకున్న దీక్షదారులు నిజజీవితంలో సైతం దురలవాట్లను దరికి చేరకుండా చూసుకోవాలని అన్నారు. నియమ నిబంధనలు జీవితంలో ఎంతో ప్రధానమని వాటిని ప్రతి ఒక్కరు పాటించాలని సూచించారు. హిందువులంతా ఐక్యంగా ఉండి తమ జాతి సంరక్షణకు పాటుపడాలని అన్నారు. ఆర్మూర్ ఎమ్మెల్యే పైడి రాకేష్ రెడ్డి ఉద్వేగ భరితమైన వాక్చాతుర్యంతో యువతను అలరించారు. కుటుంబ నియంత్రణ పేరుతో హిందుత్వం అన్నగారి పోతుందని అలా కాకుండా హిందుత్వ అభివృద్ధిపై ప్రతి ఒక్క హిందువు దృష్టి సారించాలని పిలుపునిచ్చారు. ఆర్థిక బలంపై పెడుతున్న శ్రద్ధ హిందుత్వ అభివృద్ధిపై నియంత్రణ ఎందుకు చేస్తున్నారని ఆయన హిందువులను ప్రశ్నించారు. హిందువులు ఏకమవుతున్నారంటే ఎదుటివారి గుండెల్లో గుబులు ఆరంభమవుతుందని ఇట్టి విషయాన్ని ప్రతి ఒక్క హిందువు గమనించాలని ఆయన బాహాటంగా చెప్పారు. అలాగే విజయ యాత్ర సందర్భంగా తెలంగాణ తల్లి చౌరస్తాలో యోగానంద సరస్వతి పాల్గొని ప్రసంగించారు. హిందూ మతంలో కులాల పేరుతో వివక్ష చేయడం అవివేకమైన చర్య అని అన్నారు. కులాలకు ప్రాధాన్యత లేకుండా మత అభివృద్ధిపై దృష్టి సారించాలని ముక్తకంఠంతో ఆయన హితవు పలికారు. ఎన్ఆర్ఐ ఒమన్ తెలంగాణ సమితి అధ్యక్షుడు, మండలంలోని తర్లపాడు గ్రామానికి చెందిన గుండేటి గణేష్ సహకారంతో బజరంగ్ దళ్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించినట్లు బజరంగ్ దళ్ బాధ్యుడు ప్రణయ్ తెలిపారు. అనంతరం శ్రీరామ్ నగర్ కాలనీలోని రామ మందిర ఆవరణలో అన్న ప్రసాద వితరణ గావించారు. ఈ కార్యక్రమంలో బిజెపి పార్టీ శ్రేణులతో పాటు అనుబంధ సంస్థల బాధ్యులు, శ్రీ ఆంజనేయ మాలదారులు, వివిధ పార్టీల నాయకులు, హిందువులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. కాగా ఏఎస్పీ రాజేష్ మీనా పర్యవేక్షణలో స్థానిక సిఐ అజయ్ కుమార్ ఆధ్వర్యంలో సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పోలీసు సిబ్బందితో పాటు ప్రత్యేక పోలీసు బలగాలతో భారీ బందోబస్తు నిర్వహించారు. ఇంటెలిజెన్స్ డి.ఎస్.పి జయరాం కార్యక్రమ తీరును పరిశీలించారు.

# గ్రూప్ 1 ఫలితాల్లో 22 ర్యాంకు సాధించిన శీలం మేఘ

- అభినందించిన కుటుంబ సభ్యులు



**ములుగు బ్యూరో,ఏప్రిల్ 1(జనంసాక్షి):** ములుగు పట్టణానికి చెందిన శీలం రఘువీర్ శ్రీదేవిల కుమార్తె శీలం మేఘ గ్రూప్ 1 ఫలితాల్లో స్టేట్ ర్యాంక్ 22, జోనల్ రాంక్ 12 సాధించి మంచి ప్రతిభ చాటడంతో కుటుంబ సభ్యులు సంతోషాన్ని వ్యక్తం చేశారు. ములుగు పట్టణానికి చెందిన మాజీ ఎస్బిహెచ్ సెక్యూరిటీ గార్డ్ దివంగత శీలం పాపారావు,ములుగు గ్రామపంచాయతీ మాజీ ఈవో దివంగత చాతరాజు వెంకటేశ్వర్లు మనమరాలు శీలం మేఘ మంచి ప్రతిభ కనబరిచి ర్యాంక్ సాధించినందుకు ములుగు పట్టణ వాసులతోపాటు ప్రేమనగర్ గ్రామస్తులు అభినందిస్తున్నారు.మేఘ గ్రూప్ వన్లో మంచి ర్యాంక్ సాధించి ఆ కుటుంబానికి ములుగు జిల్లాకు మంచి పేరు ప్రఖ్యాతలు తెచ్చిపెట్టిందని అభినందనలు తెలుపుతున్నారు.

# బాధితులకు నష్టపరిహారం చెల్లించాలి

- తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు రాజమల్ల సుకుమార్



**మంగపేట, ఏప్రిల్ 01(జనంసాక్షి) :** ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల బాధితులకు ప్రభుత్వం నష్టపరిహార నిధులను వెంటనే విడుదల చేయాలని తెలంగాణ మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు, ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ విజిలెన్స్ అండ్ మానిటరింగ్ కమిటీ మాజీ సభ్యులు రాజమల్ల సుకుమార్ కోరారు. మంగళవారం సుకుమార్ స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో బాధితులకు పరిహారం చెల్లించడం విషయంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని దీంతో బాధితులు వివిధ కేసులకు సంబంధించిన విషయాల్లో కోర్టులకు హాజరయ్యేందుకు, ఇతరత్రా ఖర్చులకోసం ప్రభుత్వపరంగా పరిహారం అందక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని సుకుమార్ తెలిపారు. ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసుల్లో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు బాధితులకు సమాన వాటాలను అందించాలని కోరారు. అట్రాసిటీ కేసుల్లో ఎఫ్ఐఆర్ నమోదైన తరువాత 25 శాతం పరిహారం అందుతున్నప్పటికీ ఆ తరువాత చెల్లించాల్సిన సొమ్మును ప్రభుత్వం విడుదల చేయకుండా జాప్యం చేస్తున్నారని ఆవేదనను వ్యక్తపరిచారు.ఇప్పటికైనా కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అట్రాసిటీ కేసుల్లోని బాధితులకు పెండింగ్లో ఉన్న నష్టపరిహారాన్ని వెంటనే అందజేయాల్సిందిగా సుకుమార్ ప్రభుత్వాన్ని కోరారు.

# నీటి తొట్టిపై పడి వ్యక్తి మృతి



**పాలకుర్తి, ఏప్రిల్ 01(జనంసాక్షి) :** ప్రమాదవశాత్తు నీటి తొట్టిపై పడిన వ్యక్తి అక్కడికక్కడే మృతి చెందిన ఘటన మండలంలోని వావిలాలలో జరిగింది. ఎస్సై డి. పవన్ కుమార్ తెలిపిన వివరాల ప్రకారం.. మండలంలోని వావిలాల గ్రామానికి చెందిన దొంగరి అశోక్ (42) పాలకుర్తిలో ప్రైవేటు జూనియర్ కళాశాలలో అధ్యాపకుడిగా పని చేస్తున్నాడు. ఉగాది పండుగ సందర్భంగా భార్య హరిత, ఇద్దరు కూతుళ్లను నెల్లికుదురు మండలంలోని ఆలేరుకు తన తల్లిగారింటికి పంపించాడు. ఉగాది రోజున అశోక్ స్వగ్రామమైన వావిలాలకు వచ్చాడు. సోమవారం రాత్రి మద్యం సేవించిన అశోక్ ఇంటిలో నుంచి బయటికి వచ్చి మత్తులో కాలుజారి నీటి తొటి అంచుపై పడ్డాడు. దీంతో తలకు తీవ్ర గాయమైంది. ఆ సమయంలో అందరు నిద్రలో ఉండగా, తీవ్ర రక్త స్రావం అయింది. ఇంటిలో ఎవరు గుర్తించలేకపోవడంతో అశోక్ అక్కడికక్కడే మృతి చెందాడు. మృతుడికి భార్య ఇద్దరు కూతుళ్లు ఉన్నారు. భార్య హరిత పిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై పవన్ కుమార్ తెలిపారు.

# ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

- ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్



**ఖానాపూర్, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా ప్రవేశపెట్టి అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని ఎమ్మెల్యే వెడ్మా బొజ్జు పటేల్ అన్నారు. మంగళవారం నియోజకవర్గ కేంద్రంలోని చౌక ధరల దుకాణం-1 లో లబ్ధిదారులకు అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ తో కలిసి ఎమ్మెల్యే ఉచిత సన్న బియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడురు. ప్రజా ప్రభుత్వం ప్రతి పేదవాడికి సంక్షేమ పథకాల ఫలాలు పూర్తి స్థాయిలో అందించడమే లక్ష్యంగా పని చేస్తోందని అన్నారు. ప్రజా ఆరోగ్యాన్ని దృష్టిలో ఉంచుకొని నాణ్యమైన పౌష్టికాహారాన్ని అందించాలనే లక్ష్యంతో సన్న బియ్యం పథకానికి శ్రీకారం చుట్టిందన్నారు. కార్యక్రమంలో అధికారులు,కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో తహసిల్దార్ సుజాత, కాంగ్రెస్ పార్టీ మండల శాఖ అధ్యక్షుడు దొనికేని దయానంద్, పట్టణ శాఖ అధ్యక్షుడు నిమ్మల రమేష్, మున్సిపల్ మాజీ చైర్మన్ అంకం రాజేందర్, రాజుర సత్యం, నాయకులు పరిమి సురేష్, తదితరులు పాల్గొన్నారు.

# సన్న బియ్యం పంపిణీ ఎమ్మెల్యే యశస్విని రెడ్డి



**పెద్దవంగర, ఏప్రిల్ 01(జనంసాక్షి) :** ప్రతి పేద కుటుంబానికి పోషకహారాన్ని అందించాలని కాంగ్రెస్ ప్రభుత్వం లక్ష్యం ఎమ్మెల్యే యశస్విని రెడ్డి అన్నారు.మంగళవారం మండలంలోని చిన్నవంగర గ్రామంలో తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సన్న బియ్యం పథకాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే యశస్విని రెడ్డి, ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే యశస్విని రెడ్డి మాట్లాడుతూ. ప్రభుత్వ సంక్షేమ పథకాల ఉద్దేశ్యం, సామాన్య ప్రజలకు ఆర్థిక భారం తగ్గించి, వారి జీవన ప్రమాణాలను మెరుగుపరిచేలా చేయడమే. ఉచిత సన్న బియ్యం పథకం ద్వారా ప్రతి అర్హ కుటుంబం నాణ్యమైన బియ్యాన్ని ఉచితంగా పొందేలా ప్రభుత్వం చర్యలు తీసుకుంది.ప్రతి పేద కుటుంబం ఆకలికి గురికాకుండా, పోషకాహారాన్ని సమృద్ధిగా అందుకునేలా ఈ పథకం రూపొందించబడింది. మీ అందరి సహకారంతో ఈ కార్యక్రమాన్ని సజావుగా అమలు చేస్తాము.అలాగే, బియ్యం పంపిణీలో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రతి లబ్ధిదారునికి హక్కు ఉన్న సహాయం అందేలా అధికారులను కఠినంగా పర్యవేక్షించమని కోరుతున్నాను. అనంతరం ఎమ్మెల్యే గ్రామ ప్రజలతో సమావేశమై వారి సమస్యలను తెలుసుకున్నారు. బియ్యం సరఫరా విధానం, నాణ్యతపై లబ్ధిదారుల అభిప్రాయాలు స్వీకరించి, అవసరమైన చోట్ల మెరుగుదల కోసం అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు ముద్దసాని సురేష్, రంగు మురళి, సైదులు, శ్రీనివాస్, వెంకన్న ఎల్లయ్య యాకయ్య మల్లయ్య, పూర్ణచందర్,సమ్మయ్య సతీష్ వేణు, ప్రజాప్రతినిధులు,అధికారులు, గ్రామ పెద్దలు, స్థానిక ప్రజా ప్రతినిధులు, గ్రామ పార్టీ నాయకులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, లబ్ధిదారులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

# పేదల సంక్షేమమే కాంగ్రెస్ లక్షం

- ప్రతి నిరుపేద కుటుంబం కు సన్నబియ్యం
- ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు



**చిట్యాల, ఏప్రిల్ 1(జనంసాక్షి) :** రాష్ట్రంలోని ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు. ఈ మేరకు మంగళవారం మండల కేంద్రం వెంకట్రావుపల్లి (సి) గ్రామంలోని చౌక ధరల దుకాణంలో ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ప్రారంభించి, లబ్ధిదారులకు పంపిణీ చేశారు. అనంతరం ఆయన ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రతి నిరుపేద కుటుంబం కడుపునిండా భోజనం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని ప్రారంభించిందని తెలిపారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితి బాగా లేనప్పటికీ ఇచ్చిన హామీలను ఒక్కొక్కటిగా నెరవేరుస్తూ, గత ప్రభుత్వాలు నెరవేర్చలేని పనిని కేవలం సంవత్సరం నర కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేపట్టానన్నారు. ప్రభుత్వం అధికారంలోకి రాగానే ఇచ్చిన ఆరు గ్యారంటీలను నెరవేరుస్తూనే ప్రభుత్వ ఉద్యోగ నియమాలు చేపట్టామని అన్నారు. ఇచ్చిన మాట ప్రకారం ప్రభుత్వం సన్న బియ్యం పంపిణీ పథకాన్ని చేపట్టి ,నిరుపేదలకు కడుపునిండా ఆహారం అందుతుందన్నారు. రేషన్ కార్డుల మంజూరు ప్రక్రియ అనేది నిరంతరాయంగా కొనసాగుతుందని, అర్హులైన ప్రతి కుటుంబానికి రేషన్ కార్డులు అందించి, సన్న బియ్యం పంపిణీ చేస్తామని స్పష్టం చేశారు. గతంలో రేషన్ బియ్యం పంపిణీ మాఫియాలు ఉండేవని ఇప్పుడు వాటిని శాశ్వతంగా నిర్మూలించామని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా సివిల్ సప్లై డిసిఎస్ఓ శ్రీనాథ్, జిల్లా మేనేజర్ రాములు, డిసిఎస్ఓ వేణుగోపాల్, తహసీల్దార్ హేమ, సివిల్ సప్లై ఇన్స్పెక్టర్ భాస్కర్ల రాజు, మార్కెట్ డైరెక్టర్ లక్ష్మి, రేషన్ డీలర్ బుర్ర సదయ్య, కాంగ్రెస్ పార్ట నాయకులు దెబ్బేట రమేష్ ,గూట్ల తిరుపతి, ముకిరాల మధువంశీకృష్ణ, దొడ్డి కిష్టయ్య, కామిడి రత్నాకర్ రెడ్డి, చిలుకల రాయకుమురు, గడ్డం కొమురయ్య, దబ్బేట అనిల్, బుర్ర శ్రీనివాస్ గౌడ్, బుర్ర లక్ష్మణ్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# అత్యధిక ఉత్పత్తి ఈ ఆర్థిక సంవత్సరమే సాధించాం

- భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏ రాజేశ్వర్ రెడ్డి



**భూపాలపల్లి, ఏప్రిల్ 1 (జనంసాక్షి):** భూపాలపల్లి ఏరియా మార్చి నెలలో జరిగిన బొగ్గు ఉత్పత్తి లక్ష్యాలు, ఉత్పత్తి, రవాణా వివరాలను భూపాలపల్లి ఏరియా జనరల్ మేనేజర్ ఏనుగు రాజేశ్వర్ రెడ్డి ప్రకటించిన వివరాలు. భూగర్భ గనులు ఉపరితల గనులు కలిపి బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 6.39 లక్షల టన్నులు కు గాను, సాధించిన ఉత్పత్తి 5.14 లక్షల టన్నులు చేయడం జరిగింది (సాధించిన ఉత్పత్తి శాతం 80). అదేవిధంగా బొగ్గు రవాణా లక్ష్యం 6.39 లక్షల టన్నులు కు గాను బొగ్గు రవాణా 3.89 లక్షల టన్నులు చేయడం జరిగింది ( బొగ్గు రవాణా శాతం 61). ఓపెన్ కాస్ట్ కేటీకే ఓసీ 2,3 ఓబీ రిమూవల్ 36.41 క్యూ మీ సాధించారు. అనంతరం మాట్లాడుతూ ఉత్పత్తి పెంచడానికి ఉద్యోగులందరు సమిష్టిగా కృషి చేయాలని సూచించారు . గైర్ హాజరు శాతాన్ని తగ్గించడానికి గనుల వారిగా గైర్ హాజరు ఉద్యోగులకు కౌన్సిలింగ్ నిర్వహించడం జరిగిందని తెలియచేసారు. భారీ యంత్రాలు ఎస్డిఎల్సి పని గంటలను పెంచడానికి కృషి చేయాలని కోరడం జరిగింది. ఉద్యోగులు అందరూ రక్షణతో కూడిన ఉత్పత్తిని సాధించాలని రక్షణ విషయంలో రాజీ పడేదే లేదు అన్నారు. భూపాలపల్లి ఏరియా ప్రారంభం నుండి ఇప్పటివరకు ఈ ఆర్థిక సంవత్సరంలోనే అత్యధికంగా 37,02,292 లక్షల టన్నులు ఉత్పత్తి సాధించినట్లు ప్రకటించారు. ఏప్రిల్ నెల బొగ్గు ఉత్పత్తి లక్ష్యం 3.85 లక్షల టన్నులుగా నిర్దేశించుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో సింగరేణి అధికారులు వెంకట రామారెడ్డి, వెంకటరమణ, జ్యోతి, బిక్షమయ్య, రవికుమార్, సురేఖ, అరుణ్ ప్రసాద్, కావూరు మారుతి పాల్గొన్నారు.

# పేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ లక్ష్యం

- బుర్ర దేవేందర్ గౌడ్



**నడికూడ, ఏప్రిల్ 1 (జనంసాక్షి):** రాష్ట్రంలోని నిరుపేదల ఆకలి తీర్చడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని నడికూడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బుర్ర దేవేందర్ గౌడ్ అన్నారు. మంగళవారం నడికూడ మండలం నర్సక్కపల్లి గ్రామంలో పరకాల ఎమ్మెల్యే రేవూరి ప్రకాశ్ రెడ్డి ఆదేశాల మేరకు నర్సక్క పల్లి గ్రామ రేషన్ షాపులో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బుర్ర దేవేందర్ గౌడ్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తూచా తప్పకుండా నెరవేరుస్తుందని పేద ప్రజల సంక్షేమమే కాంగ్రెస్ ప్రజాపాలన లక్ష్యమని పేర్కొన్నారు. తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను నెరవేరుస్తూ ఇంకెన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెడుతున్నారని గుర్తు చేశారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి, మంత్రులకు, పరకాల ఎమ్మెల్యే రేవంత్ రెడ్డికి నడికూడ మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ పాడి కల్పన ప్రతాపరెడ్డి, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు గుర్రాల సాంబరెడ్డి, మలకపేట టెంపుల్ డైరెక్టర్ నిట్టె బాలరాజు, సీనియర్ నాయకులు నాగుల శ్రీనివాసరావు,కొడపాక ఐలయ్య,గ్రామ ప్రధాన కార్యదర్శి తలగంపరాజు,ఆవుల సుమన్,పాడి వివేక్ రెడ్డి,జుక్కజువ్వ రాజు యాదవ్ పాల్గొన్నారు.

# బైక్‌పై నుండి పడి మహిళా మృతి



**నూగూర్, వెంకటాపురం ఏప్రిల్ 1(జనంసాక్షి):** ములుగు జిల్లా వెంకటాపురం మండల కేంద్రంలోని చిరుతపల్లి గ్రామంలో సోమవారం సాయంత్రం 5గంటలకు బైక్‌పై వెళ్తున్న మహిళా అదుపుతప్పి కింద పడి తలకు బలమైన దెబ్బ తగలడంతో స్పృహ కోల్పోయింది. క్షత గాత్రురాలు చిరుతపల్లి గ్రామం నివాసి అయినా అట్టం ముత్తమ్మ భర్త కృష్ణ మూర్తి వయసు(50) గుర్తించారు.గ్రామస్తులు హుటాహుటిన వెంటనే 108 ద్వారా వెంకటాపురం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. పరిస్థితి విషమించడంతో మెరుగైన వైద్యం కోసం ములుగు తరలించారు. అక్కడ ఆమె పరిస్థితి విషమంగా మారడంతో వరంగల్ ఎంజీఎం తరలించగా అక్కడ చికిత్స పొందుతూ మృతి చెందినట్లు తెలిపారు.దీనితో చిరుతపల్లి గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి.

# అభాగ్యులకు ఆసరాగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్



**పాలకుర్తి, ఏప్రిల్ 01 (జనంసాక్షి) :** అనాధలకు, అభాగ్యులకు అండగా అమ్మ చారిటబుల్ ట్రస్ట్ నిలిచింది. వివరాల్లోకి వెళితే.పాలకుర్తి పట్టణ కేంద్రానికి చెందిన గుంటోజు మధు అనారోగ్యంతో మృతిచెందగా. అమ్మ చారిటబుల్ ట్రస్ట్ సభ్యులు మంగళవారం బాధిత కుటుంబ సభ్యులను పరామర్శించి, 25 కేజీల బియ్యం, నిత్యావసర సరుకులను అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ చైర్మన్ యతిపతి శ్రీకాంత్, జనరల్ సెక్రటరీ జీడి హరీష్, కోశాధికారి ఒర్రె కుమారస్వామి, ట్రస్ట్ సభ్యులు తాళ్లపల్లి రత్నాకర్, పెండ్లి భాస్కర్ మరియు మృతుడి కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పేదలు ఆరోగ్యంగా ఉండేందుకే సన్న బియ్యం

- ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి



**పాలకుర్తి, ఏప్రిల్ 01(జనంసాక్షి) :** ప్రజా పాలన ప్రభుత్వంలో రాష్ట్రంలోని పేద ప్రజలందరు ఆరోగ్యంగా ఉండేందుకు, పేదలందరికీ పౌష్టికా హారం అందించేందుకు ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా సన్న బియ్యం పంపిణీ పథకం కార్యక్రమాన్ని ప్రారంభించిందని స్థానిక ఎమ్మెల్యే మామిడాల యశస్విని రెడ్డి అన్నారు. మంగళవారం మండల కేంద్రంలోని శాతపురం గ్రామంలో సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఎమ్మెల్యే యశస్వినిరెడ్డి ముఖ్యఅతిథిగా హాజరై ప్రారంభించారు. ఈ సం దర్భంగా ఆమె మాట్లాడుతూ సంపన్న వర్గాలకు చెందిన వారే సన్న బియ్యం తింటున్నారని అయితే ప్రభుత్వం పేదలకు కూడా సన్న బియ్యం పంపిణీ చేయాలనే సదుద్దేశ్యంతోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈ నిర్ణయం తీసుకున్నారని అన్నారు. సన్న వడ్లు సాగు పెంచాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం రూ. 500 భోనస్ ఇచ్చిందన్నారు. నియోజక వర్గంలో 3500 ఇందిరమ్మ ఇండ్లు మంజూరి అయ్యాయని అన్నారు. నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కల్పనకు రాజీవ్ యువ వికాస్ పథకాన్ని అమలు చేస్తున్నట్లు తెలిపారు. సన్నబియ్యం పంపిణీలో అక్రమాలకు పాల్పడితే కఠిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. అర్హులైన పేదలందరికి నన్న బియ్యం అందించా లని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్రీనివాస్, నాయకులు రాపాక సత్యనారాయణ, గిరగాని కుమారస్వామి, పసులాది వెంకటేష్, వీరమనేని యాకాంతరావు, మారజోడు సంతోష్, లోనె శ్రీనివాస్, ఏలూరి యాకయ్య, మణెమ్మ, పులి గణేష్, గడ్డం యాక సోమయ్య, గోనె మైసిరెడ్డి. చిలువేరు సంపత్, బైకానీ ఐలేష్. గాదపాక భాస్కర్. తదితరులు ఉన్నారు.

# రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ



**రామకృష్ణాపూర్,(జనంసాక్షి) :** చెన్నూర్ ఎమ్మెల్యే వివేక్ స్వామి ఆదేశాల మేరకు క్యాతన్ పల్లి మున్సిపాలిటీలోని శివాజీ నగర్, జ్యోతి నగర్, అమరవాది రేషన్ కార్డుదారులకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని మంగళవారం ప్రారంభం చేశారు. ఈ సదవకాశాన్ని ప్రతి ఒక్క రేషన్ కార్డుదారులు వినియోగించుకోవలసిందిగా కాంగ్రెస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పల్లె రాజు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలోని ప్రతి పేదవారి ఇంటికి సన్నబియ్యం చేరాలన్న చారిత్రాత్మక పథకానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి శ్రీకారం చుట్టారని ఉగాది, రంజాన్ పండుగల శుభసందర్భంగా ప్రజా పంపిణీ వ్యవస్థ ద్వారా ప్రారంభించటం జరిగిందని పేర్కొన్నారు. పేదవారికి పట్టెడన్నం పెట్టాలన్న ఆలోచనతో సన్నబియ్యం పథకాన్ని ప్రారంభించడం గొప్ప ఆశయంతో కూడినదని తెలిపారు. రాష్ట్రంలోని 3 కోట్ల 10 లక్షల మందికి ఆరు కిలోల సన్నబియ్యం అందజేయటానికి కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని, ఇది చరిత్రలో శాశ్వతంగా నిలిచిపోయే పథకం అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి వోడ్నాల శ్రీనివాస్, గాండ్ల సమ్మయ్య, మహంకాళి శ్రీనివాస్, మాజీ వైస్ చైర్మన్ సాగర్ రెడ్డి, గోపు రాజం,పుల్లూరి కళ్యాణ్, కనక రాజు, సీనియర్ కాంగ్రెస్ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు , పార్టీ అభిమాన శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.